


# విజయభాను





విశాఖపట్నం, శుక్రవారం 21-08-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 298 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# పర్యాటక రంగానికి ఏపీ చిరునామాగా మారాలి

- ప్రపంచ పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు తగిన స్థానం
- రాజస్థాన్‌తో ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

## పర్యాటక శాఖపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి : పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చేవారికి అనువుగా నూతన పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఏపీ టూరిజం ఆన్‌లైన్ ట్రేడ్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను ప్రారంభించారు.

అనంతరం పర్యాటకశాఖపై సమీక్ష నిర్వహించారు. పాలసీలో మార్పులు చేర్పులపై అధికారులకు సీఎం జగన్ సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు తగిన స్థానం కల్పించాలన్నారు. రాజస్థాన్‌తో ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటక రంగానికి ఏపీ చిరునామాగా మారాలని పేర్కొన్నారు. ఆతిథ్య రంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 12 నుంచి 14 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేయాలని తెలిపారు. అరకులో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. "హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌లో మంచి కాలేజీ పెట్టాలి. ఈ కాలేజీ నుంచి బయటకు వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం ఉండాలి. ఏపీటీడీసీ ప్రాపర్టీస్,లోన్స్ విషయంలో ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం కావొద్దు. సగం పూర్తైన ప్రాజెక్ట్‌లు ముందు పూర్తి చేయాలని" సీఎం జగన్ ఆదేశించారు.


### సీఎం జగన్ సానుకూలంగా స్పందించారు: అవంతి శ్రీనివాస్

సమీక్షా సమావేశం అనంతరం పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ 12 ప్రాంతాల్లో 7 స్టార్ హెూటల్స్, ఇంటర్నేషనల్ స్థాయి హెూటల్స్ త్వరలోనే రానున్నాయని పేర్కొన్నారు. "రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలను కోవిడ్ ప్రొటోకాల్ పాటిస్తూ ఓపెన్ చేస్తాం. ఎకో టూరిజం,

తరువాయి 2లో..

### వెయ్యేళ్లు ఉండేలా అయోధ్య రామమందిరం..

# ప్రారంభమైన పనులు



**అయోధ్యలో రామాలయ నిర్మాణం ప్రారంభమైంది. మందిరం నిర్మించనున్న ప్రాంతంలో ఇంజినీర్లు.. భూసార పరీక్షలను నిర్వహిస్తున్నారు. మందిర నిర్మాణం 36 నుంచి 40 నెలల్లో పూర్తికానున్నది.**

ఢిల్లీ : శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు ఇవాళ ఢిల్లీలో సమావేశం అయ్యారు. రామాలయ నిర్మాణం, నిర్వహణ అంశాన్ని వాళ్ళు చర్చించనున్నారు. అయోధ్యలో నిర్మించనున్న రామాలయం కోసం ఈనెల 5వ తేదీన ప్రధాని మోదీ భూమిపూజ చేసిన విషయం తెలిసిందే. అయితే ట్రస్టు జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్.. రామమందిర వివరాలను బుధవారం వెల్లడించారు. హిందూ భక్తులు ఆలయ నిర్మాణం కోసం రాగిని విరాళం ఇవ్వాలంటూ ఆయన కోరారు. 1990లో శిలలను దానం చేసినట్లుగానే.. దేశవ్యాప్తంగా ఉన్న హిందువులంతా రాగి వైర్లు కానీ, రాడ్లు కానీ దానం చేయాలన్నారు. కనీసం వెయ్యేళ్లు చెక్కుచెదరకుండా ఉండే విధంగా ఆలయాన్ని నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు

ఎల్ అండ్ టీ కంపెనీ నిర్మాణ బాధ్యతలు చేపట్టనున్నది. భూపరీక్ష కోసం ఐఐటీ చెన్నై ఇంజినీర్లను పిలిపించినట్లు ఆయన చెప్పారు. భూకంపాల నుంచి ఆలయాన్ని రక్షించుకునే విధంగా ఉండేందుకు సెంట్రల్ బిల్డింగ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు పనిచేయనున్నట్లు చంపత్ రాయ్ చెప్పారు. భక్తులు ఇచ్చిన రాగితో అయోధ్య ఆలయ నాణ్యత మరింత పెరగనున్నట్లు తెలిపారు. నిర్మాణం కోసం రాగి రాడ్లు అవసరమని, కనీసం పది వేల రాడ్లు అవసరం ఉంటుందన్నారు. నిర్మాణం కోసం కేవలం రాళ్లను వాడనున్నట్లు చెప్పారు. ఉక్కును వినియోగించడం లేదన్నారు. అయోధ్య రామాలయ నిర్మాణం కోసం కనీసం 36 నుంచి 40 నెలల సమయం పడుతుందని తెలిపారు. ముస్లింలు కూడా ఆలయ నిర్మాణం కోసం విరాళాలు ఇవ్వవొచ్చు అన్నారు.

# ఇంటిలోనే వినాయక చవితి పూజలు

## జిల్లా కలెక్టరు వి. వినయ్‌చంద్



విశాఖపట్నం : వినాయక చవితి పూజలు ఇంటిలోనే నిర్వహించుకోవాలని జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కరోనా వ్యాప్తి దృష్ట్యా వీధుల్లో వినాయక చవితి సంబరాలు ఏర్పాటు చేయరాదని ఆయన స్పష్టం చేసారు. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేస్తూ వీధుల్లో వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టరాదని ఆయన పేర్కొన్నారు. ఇంటిలోనే పూజలు నిర్వహించుకోవాలని ఆయన స్పష్టం చేసారు. వీధుల్లో సంబరాలు చేస్తే కరోనా వైరస్ వ్యాప్తికి కారణం కాగలరని, ఎపిడమిక్ చట్టం క్రింద చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. దీనిని ప్రజలు గమనించి సాంప్రదాయ బద్ధంగా కుటుంబం యావత్తు ఇంటిలోనే ప్రశాంతంగా పూజలు నిర్వహించుకుని భగవంతుని ఆశిస్సులు పొందాలని సూచించారు. అపార్టుమెంట్లు మరియు నివాస గృహాలలో ఏర్పాటుచేయు గణపతి విగ్రహములు 3 అడుగులు మించి ఉండరాదు. అట్లే వారి నివాస ప్రాంగణంలోనే సదరు ఉత్సవములు జరుపుకొనవలెను. ఆలయాల వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా కాకుండా సామాజిక దూరం పాటిస్తూ దర్శనం చేసుకొనవలెను. అట్లే తీర్థ ప్రసాదములు పంచరాదు. ఏవిధమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరాదు. ప్రతి

తరువాయి 2లో..

### వైజాగ్‌కు 9వ ర్యాంకు రావడమే

# దీనికి నిదర్శనం

### వైఎస్సార్‌సీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి



ఢిల్లీ : విశాఖపట్నం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోందని, స్వచ్ఛ సర్వేక్షన్ లో వైజాగ్ కు 9వ ర్యాంకు రావడమే దీనికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. గతంలో 23వ స్థానంలో ఉన్న విశాఖపట్నం సీఎం జగన్ నాయకత్వంలో 9వ ర్యాంక్‌కి చేరుకుందన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ నాయకత్వంలో విశాఖ అభివృద్ధికి కృషి చేస్తున్న జీవీఎంసీ కి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు.

# రాజధాని అంశం కేంద్ర పరిధిలోనిది కాదు

### ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు

శ్రీకాకుళం : రాజధాని అంశం కేంద్ర పరిధిలోనిది కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మరోసారి స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో సింగపూర్, జపాన్ తరహా రాజధాని అంటూ చంద్రబాబు హడావుడి చేశారు తప్ప.. చేసిందేమీ లేదని విమర్శలు గుప్పించారు. శ్రీకాకుళంలో పోర్టు ఎందుకు కట్టలేదో.. చర్చకు రావాలని చంద్రబాబును ఆయన నిలదీశారు. అమరావతి రాజధాని నిర్మాణంపై ఆనాడు చంద్రబాబు కేంద్రాన్ని సంప్రదించలేదన్నారు. ప్రారంభోత్సవం అంటే ప్రధాని మోదీ వచ్చారు తప్ప.. అప్పుడు కూడా చంద్రబాబును బీజేపీ ప్రశ్నించలేదని సోము వీర్రాజు పేర్కొన్నారు.




# మహిళా సాధికారత కోసమే 'చేయూత'



అమరావతి : మహిళా సాధికారత కోసమే "వైఎస్సార్ చేయూత" కార్యక్రమాన్ని చేపట్టామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు చెందిన 45-60 ఏళ్ల మధ్యనున్న మహిళలకు చేయూత ద్వారా సహాయం అందించామని చెప్పారు. సంతృప్త స్థాయిలో పథకాన్ని అమలు చేశామన్నారు. గురువారం ఏపీలో "వైఎస్సార్ చేయూత"ద్వారా మహిళా సాధికారత కోసం మరో మూడు దిగ్గజ కంపెనీల తోడ్పాటుకు ఒప్పందం కుదిరింది. ప్రభుత్వంతో రిలయన్స్ రిటైల్-జియో, అల్లాన కంపెనీలు అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. సీఎం జగన్ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ మహిళలకు చేయూతను అందించాం. నాలుగేళ్ల పాటు క్రమం తప్పకుండా, స్థిరంగా వారికి 18,750 రూపాయలు ఇస్తున్నాం. అర్హులైన వారందరికీ కూడా ఏడాదికి 18,750 రూపాయల చొప్పున నాలుగేళ్లలో 75 వేల రూపాయలు ఇస్తున్నాం. 23 లక్షల మంది మహిళలకు సుమారు 4,300 కోట్ల రూపాయలు ఇచ్చాం. వచ్చే నెల ఆసరాను ప్రారంభిస్తున్నాం. నాలుగేళ్ల పాటు దాదాపు 93 లక్షల మంది మహిళలను ఆసరా ద్వారా ఆదుకుంటాం. చేయూత, ఆసరా రెండూ పథకాలు పొందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఉంటారు. వారికి పెద్దగా మేలు జరుగుతుంది. ఆసరా కింద ఏడాదికి 6700 కోట్ల రూపాయలు సుమారు 9 లక్షల గ్రూపులకు అందిస్తున్నాం. ఏడాదికి దాదాపు 11 వేల కోట్ల రూపాయలు మహిళా సాధికారత కోసం ఖర్చు చేస్తున్నాం. దాదాపు కోటి మంది మహిళలు లబ్ధి పొందుతున్నారు. స్థిరమైన జీవనోపాధి వారికి కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపే దిశగా ముందడుగు వేస్తున్నాం. ఇప్పటికే అమూల్, హెచ్‌యూఎల్, ఐటీసీ, ప్రొక్టర్ అండ్ గాంబల్‌తో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఇప్పుడు రిలయన్స్, అలనా గ్రూపులు కూడా భాగస్వాములయ్యాయి. మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పించాలన్నది మా ప్రయత్నం. మేం ఇచ్చే డబ్బు వారి జీవితాలను మార్చేదిగా ఉండాలి. ఈ దిశగా మీ సహకారాన్ని కోరుతున్నాం" అని అన్నారు.

# జర్నలిస్ట్ సాయిశంకర్ ను పరామర్శించిన కె.కె.రాజు



కంచరపాలెం : ఇటీవలె ఎన్ ఏ డి సమీపంలో జరిగిన రోడ్ ప్రమాదంలో కంచర పాలెం ప్రాంత సాక్షి విలేకరి సాయి శంకర్ కు గాయాలయ్యాయి. గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు సాయి శంకర్ నివాసంకు వెళ్లి ఆయనను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు నాయకులు కటుమూరి సతీష్, నీలి రవి పాల్గొన్నారు.

# మలేరియా రహిత జిల్లాగా శ్రీకాకుళం



శ్రీకాకుళం : మలేరియా రహిత జిల్లాగా శ్రీకాకుళం జిల్లాను తయారుచేయుటకు సంపూర్ణ దోమల నివారణకు చర్యలు తీసికుంటున్నామని శ్రీకాకుళం జిల్లా మలేరియా నివారణ అధికారి గొల్ల వీర్రాజు చెప్పారు. గురువారం శ్రీకాకుళం లో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో దోమల నివారణకు సమగ్ర కార్యాచరణ రూపొందించి, పగడ్బంధీగా అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో 368 గ్రామాలను హైరిస్క్ గ్రామలుగా గుర్తించి, పెద్ద ఎత్తున ఆ గ్రామాల్లో పిచికారీ చేస్తున్నామని అన్నారు.హై రిస్క్ ప్రాంతాల్లో లక్ష గంబుషియా చేపలను పెద్ద నీటి నిల్వ గల ప్రాంతాల్లో విడిచిపెట్టామని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో దోమల నివారణకు పెద్ద ఎత్తున అవగాహనా సదస్సులు, సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ప్రజలు మలేరియా బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ప్రతీ ఒక్కరూ ఆయా ప్రాంతాల్లో నిల్వ నీరు లేకుండా చేసికుంటే దోమకాటుకు గురికాకుండా కాపాడుకోవచ్చు అని ఆయన తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒక్క ఏజన్సీ ప్రాంతాల్లో ఉన్నాయని , గిరిజనులకు 50,900 దోమతెరలు పంపిణీ చేసామని, ఇందులో గిరిజన విద్యార్థు లకు 12,900 దోమతెరలు అందించామని అన్నారు.దోమతెరలు వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రతపై ఏజన్సీ ప్రాంతాల్లో సదస్సులు, సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.శ్రీకాకుళం జిల్లాలో రెండు విడతల్లో మలేరియా పిచికారీ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. మొదట విడత పూర్తి స్థాయిలో జరిగిందని, రెండవ విడత ఆగస్టు 1 నుండి నుండి సెప్టెంబర్15 వరకు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటీడీఏ పరిధిలో దోనుబాయ్,కుసిమి ,పూతికవలస,పొల్ల గిరిజన ప్రాంతాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిం చామని వీర్రాజు చెప్పారు.

### కేంద్ర బిజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ

# సచివాలయాల వద్ద నిరసనలు




విశాఖపట్నం : మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 20న సచివాల యాల వద్ద నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఇందుల్లో భాగంగా అక్కలయ్యపాలెం 45వ వార్డు సచివాలయం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పాల్గొన్నారు.

అనంతరం లోకనాథం మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రస్తుత కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైంది. ప్రజలను ఆదుకోవల్సిన ప్రభుత్వం దొరికిందే తడువుగా దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్మే పనిలో నిమగ్నమైంది.

ప్రజల ప్రాణాలను గాల్లోకి నెట్టిసి కళ్లబొల్లు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నది. ఈ కష్టకాలంలో ప్రజలందరికీ ఆరునెలలు పాటు నెలకి రూ. 7,500/-లు, ప్రతి మనిషికి 10 కేజీల బియ్యం, ఆహార వస్తువులు ఇచ్చి ఆదుకోవాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, పట్టణ ప్రాంతాలకు వర్తింపజేయాలని, కరోనా రోగులకు మెరుగైన వైద్యం, నాణ్యమైన ఆహారం అందించాలని, కార్పొరేట్ హాస్పటల్స్ దోపిడీని అరికట్టాలని,

కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విడనాడాలని, రైతాంగానికి హానీచేసే 3 ఆర్డినెన్స్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం అక్కయ్యపాలెం జోన్ కార్యదర్శి ఆర్‌పి రాజు, పి.గౌరీష్, పి.జ్యోతి, పి.సత్యవతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# 25 నుండి ఏపీపీఎస్సీ డిపార్టుమెంటల్ పరీక్షలు

శ్రీకాకుళం : ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపిపిఎస్సీ) ఈ నెల 25 నుండి డిపార్టుమెంటల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి తెలిపారు. ఈ మేరకు గురు వారం ఒక ప్రకటన జారీ చేస్తూ 25వ తేదీ నుండి సెప్టెంబరు 1వ తేదీ వరకు డిపార్టుమెంటల్ పరీక్షలను ఆన్ లైన్ మరియు కేంద్రాలలో వ్రాత పద్ధతిలో నిర్వహిస్తుందని చెప్పారు. 29, 30 తేదీలలో ప్రభుత్వ సెలవు దినం, ఐచ్ఛిక సెలవు దినం కారణంగా పరీక్షలు నిర్వహించడం లేదని ఆయన పేర్కొన్నారు. పరీక్షలను జి.ఎం.ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగు అండ్ టెక్నాలజి, శ్రీ శివాని ఇంజనీరింగు కళాశాలల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆబ్జెక్టివ్ విధానంలో ఉండే పరీక్షలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మరల మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఆబ్జెక్టివ్ పరీక్షలు ఆన్ లైన్ ద్వారానే నిర్వహిస్తారని తెలిపారు. వ్రాత పద్ధతిలో నిర్వహించే పరీక్షలను ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని వివరించారు. ఏపిపిఎస్సీ సమకూర్చే బుక్ లెట్ లో జవాబులు వ్రాయాల్సి ఉంటుందని స్పష్టం చేసారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ లో గల పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను పరిధిలో పెప్సీ 11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఇతర మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం తొమ్మిది 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పిలకవని పాలెం, బింద్రానగర్, ధర్మపురి కాలనీ, కార్ షెడ్, చాణక్యపురి లే అవుట్, పీర్లెస్ కాలనీ, తారకరామా నగర్, షిప్ యార్డ్ లే అవుట్, సప్తగిరి కాలనీ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రామ సచివాలయం సర్వేయర్లకు డిజిటల్ సర్వే శిక్షణ



కంచరపాలెం : ఇటివలే గ్రామ సచివలయం లో నియమితు లైన సర్వేయర్లకు జీవీఎంసీ 39 వ వార్డు పరిది మాదవదర వూడా కాలనీలో డిజిటల్ సర్వే పై సితమ్మధార మండల సర్వేయర్ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ నిచ్చారు. ఈమేరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా గ్రామాల పునర్నిర్మాణం కోసం అన్ని గ్రామ సర్వేయర్లకు మరింత శిక్షణ ఇవ్వడానికి సచివలయం సర్వేయర్లు మరియు టాస్క్ ఫోర్స్ సర్వేయర్లకు మాస్టర్ ట్రైనీలుగా శిక్షణ నివ్వటం జరుగుతోందన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు డిజిపిఎస్ సర్వే సాధనాలు మరియు ఆటోకాడ్ సాఫ్ట్‌వేర్ ద్వార శిక్షణ నిర్వహిస్తునామని తెలియజేశారు.

# 12 గంటల్లో కోడాపల్లి, కుముడుపల్లి రహదారి మరమ్మత్తులు

### పిఓ ఆదేశాలు అమలు - తారు రోడ్డు వేస్తాం : పి.ఆర్ఈఈ



పాడేరు : మండలంలోని గుత్తులపుట్టు పంచాయతీ పరిధిలోని కోడాపల్లి కుముడుపల్లి రహదారిని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పన్నెండు గంటల వ్యవధిలోనే మరమ్మతులు చేసి రవాణాకు అనుకూలంగా తీర్చి దిద్దారు. "అధ్వాన్నంగా కోడాపల్లి ,కుముడుపల్లి, గోమంగి రహదారి " బుధవారం పత్రికలలో ప్రచురించిన వార్తను చూసిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి డా.వెంకటేశ్వర్ ఆయా పేపర్ క్లిప్పింగ్లను పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులకు పంపించి తగిన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పి ఆర్ ఈ ఈ కుసుమభాస్కర్ కోడాపల్లి రోడ్డు ను పరిశీలించి రూ.2లక్షలు వ్యయంతో వెంటనే మరమ్మతులు చేపట్టి బుధవారం సాయంకాలనికి పనులు పూర్తి చేసి రవాణాకు అనువుగా రోడ్డును అభివృద్ధి చేశారు. కోడాపల్లి, కుముడుపల్లి రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేయాలని ప్రాజెక్ట్ అధికారి అదేశించారని తారు రోడ్డు వేస్తామని ఈ ఈ కుసుమభాస్కర్ వెల్లడించారు.గురువారం ఈమేరకు ఒక ప్రకటన పత్రికలకు విడుదల చేసారు.

# ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ



కంచరపాలెం : శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు లో భాగంగా గురువారం మురళీ నగర్ బ్యాంక్ కోలని వద్ద ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్నా 25 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బాలభాను స్కూల్ టిచర్సు, శివగామి మహిళా మండలి సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ట్రస్ట్ వ్యవ స్థాపకురాలు కీర్తి పట్నాయక్ పర్యవేక్షించారు.

# సచివాలయంకు భూమి పూజ

కాకినాడ రూరల్ : ఇంద్రపాలెం గ్రామ పంచాయతీ శ్రీనివాస నగర్‌లో 3వ సచివాలయంకు రూరల్ వ్యవసాయ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ గీశాల శ్రీను కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యకులు చీమకుర్తి కిషోర్, కొట్టగల రాంబాబు, బాడి లంక సత్యన్నారాయణ, పలివెల శ్రీనివాస్, ఆంబోతుల తారకరామారావు, గోవిందు,అరిపిరాల శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

# పర్యాటక రంగానికి ఏపీ చిరునామాగా మారాలి

టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసున్నాం. కోవిడ్ వల్ల హెూటల్స్, రిసార్ట్స్ నష్టపోయాయి. వారందరూ రాయితీల కోసం వినతి పత్రాలు ఇచ్చారు. దీనిపై సీఎం వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించారు. విజయవాడ బాపు మ్యూజియం త్వరలోనే ప్రారంభిస్తాం. శిల్పారామాలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం. సెప్టెంబర్ నుంచి టూరిస్టులను అనుమతించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని" మంత్రి తెలిపారు.

# ఇంటిలోనే వినాయక చవితి పూజలు

ఒక్కరూ భౌతిక దూరాన్ని పాటిస్తూ వైరస్ వ్యాప్తి కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వినాయక మండపాలకు అనుమతి లేదు. వినాయక చవితి సందర్భంగా వీధులు, బజార్లలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఇంట్లోనే వేడుకలు చేసుకోవాలని ఆయన కోరారు. వినాయకచవితిరోజు కాని, నిమజ్జనం రోజు కాని ఊరేగింపులు జరపడం, భక్తులు గుమిగూడి సమూహంగా నిమజ్జనం చేయడం వంటి కార్యక్రమాలకు అనుమతి లేదు. పై సూచనల పై గ్రామ/ మండల/ డివిజన్/ మున్సిపల్/ కార్పొరేషన్ పరిధిలో ఆయా శాఖల అధికారులు విధిగా గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీలను పిలిచి సమావేశం ఏర్పాటుచేసి కోవిడ్ మహమ్మారి కారణంగా నిభందనలు పాటించేలా అన్ని సూచనలు తెలియజేయాలన్నారు.

# ఆయన ప్రజాదరణ లేని వ్యక్తి



విజయవాడ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన 43వ డివిజన్‌లో కోటి పది లక్షల రూపాయలతో పంపింగ్ వాటర్ సర్వీస్‌లైన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వెల్లంపల్లి మాట్లాడుతూ.. సీఎం జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే చంద్రబాబు నాయుడు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

చంద్రబాబు హైదరాబాద్‌లో కూర్చొని జూమ్ యాప్ ద్వారా నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రజాదరణ లేని వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. ప్రజలకు అందే సంక్షేమ ఫలాలను చంద్రబాబు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అమరావతి విషయంలో రైతులను చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని విమర్శించారు. రాజధాని విషయం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం అని కేంద్ర ఇప్పటికే రెండు సార్లు ప్రకటించినా.. టీడీపీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో కోవిడ్ టెస్టుల్లో ఏపీ మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లంపల్లి అన్నారు.

# శబరి వంతెనను ఢీకొట్టి రెండు ముక్కలైన లాంచీ

చింతూరు: తూర్పు గోదావరి జిల్లా చింతూరు వద్ద లాంచీ ప్రమాదం జరిగింది. శబరి వంతెన పిల్లర్‌ను ఢీకొని లాంచీ రెండు ముక్కలైంది. ఘటన జరిగిన సమయంలో అందులో నలుగురు సిబ్బంది ఉన్నారు. వీరిలో ముగ్గురు గల్లంతైనట్లు సమాచారం. గల్లంతైనవారి కోసం గాలింపు చేపట్టారు. గోదావరి వరద బాధితులకు సరకులు అందజేసి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



గాజువాక : శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక చతుర్థి సందర్భంగా 65వ వార్డులో జనసేన - బీజేపీ ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి శ్రీమతి రెయ్యి రత్న గారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, పర్యావరణాన్ని కాపాడాలనే ముఖ్య ఉద్దేశ్యంతో గురువారం మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూ పోర్టు సి.ఐ పైడపు నాయుడు పాల్గొని మాట్లాడుతూ కరోనా విజృంభిస్తోంది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో బహిరంగ ప్రదేశాలలో మండపాలు ఏర్పాటు చెయ్యకూడదని అన్నారు.

కరోనా మహమ్మారి కారణంగా వార్డు ప్రజలందరూ ఇళ్ళల్లో ఉండి పూజలు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ నెల 22వ తేదీన జరగబోవు వినాయక చవితి సందర్భంగా, పర్యావరణాన్ని పరిరక్షించే మట్టి విగ్రహాలు పంపిణీ చెయ్యడం అభినందనీయం అని రెయ్యి రత్న ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఢిల్లీ, సాడే రామారావు, హరిబాబు, జనసేన నాయకులు తెప్పల చిరంజీవి మజ్జి వాసు, సీరం రమేష్, సత్యం, శ్యామ్, జై కుమార్, లావేటి వాసు, జనసేన వీర మహిళలు రాజేశ్వరి, లక్ష్మి, చందు, పాల నూకరత్నం తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# విజయవాడ @ 4 విశాఖ @ 9

### స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల వెల్లడి

### నాలుగోసారి ఇండోర్‌దే ప్రథమ స్థానం

దిల్లీ : పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన 'స్వచ్ఛ సర్వేక్షణ్-2020' అవార్డులను కేంద్రం ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 4242 పట్టణాలు, 62 కంటోన్మెంట్ బోర్డుల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే చేపట్టి ఫలితాలను కేంద్ర పట్టణ, గృహనిర్మాణ శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరీ గురువారం విడుదల చేశారు. 10లక్షలకు పైబడిన నగరాల జాబితాలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం వరుసగా నాలుగోసారి ప్రథమ స్థానంలో నిలిచింది. రెండో ర్యాంకును సూరత్, మూడో ర్యాంకు నవీ ముంబయి దక్కించుకోగా నాలుగో స్థానంలో విజయవాడ నిలిచింది. విశాఖ 9వ ర్యాంకు సాధించగా.. హైదరాబాద్ 23 స్థానంలో నిలిచింది. అలాగే, లక్ష నుంచి 10లక్షలు జనాభా కలిగిన పట్టణాల జాబితాలో ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్ తొలి స్థానంలో నిలవగా.. మైసూర్ రెండో స్థానంలో, న్యూదిల్లీ (ఎన్‌డీఎంసీ) మూడో స్థానంలో నిలిచాయి. ఈ కేటగిరీలో తిరుపతి 6వ ర్యాంకు సాధించగా.. రాజమహేంద్రవరం 51బీ ఒంగోలు 57బీ కాకినాడ 58బీ కరీంనగర్ 72బీ తెనాలి 75బీ కడప 76బీచిత్తూరు 81బీ తాడిపత్రి 99వ ర్యాంకుల్లో నిలిచాయి. స్వచ్ఛతపై ప్రపంచంలోనే అతి పెద్ద సర్వే ఇదేనని అధికారులు తెలిపారు. మొత్తం 4242 నగరాల్లో 28 రోజుల పాటు సర్వే చేపట్టారు. సర్వేలో భాగంగా క్షేత్రస్థాయి నుంచి 24లక్షలకు పైగా ఫొటోలను జియోట్యాగ్ చేశారు. అంతేకాకుడా 1.9కోట్ల మంది పౌరుల నుంచి ఫీడ్ బ్యాక్‌ను సేకరించారు. ఇది పూర్తిగా డిజిటల్ సర్వే.

# నూతన స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అధీప్‌రాజ్

లంకెలపాలెం : పరవాడ మండలం పెద ముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాబార్డ్ నిధులు సుమారు రూ.1. 16 కోట్ల వ్యయంతో చేపట్టే నూతన భవన నిర్మాణానికి పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అధీప్ రాజ్ గురువారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో పాఠశాలల ఆధునీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పైలా సన్యాసిరాజు, స్థానిక నాయకులు బంధం వెంకటరమణ, ఒమ్మి అర్జున్, పల్లా అప్పారావు, కలవలపల్లి సత్యనారాయణ, కిరణ్ చంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రౌతు నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ములగాడ: వినాయకచవితి సందర్భంగా పశ్చిమ నియోజిక వర్గం సంఘసేవకులు పెదరెడ్ల నానాజీ ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయక విగ్రహాలను 7వార్డులలో ఇంటింటికి వెళ్లి పంచిపెట్టడం జరిగినది. ఈ సందర్భంగా పెదరెడ్ల నానాజీ మాట్లాడుతూ కరోనా వ్యాధి వ్యాప్తి ఎక్కువగా వుండటం వలన ఎవరు కూడా మండపాలు ఎర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్టించరాదని, ప్రతి ఒక్కరు కరోనా నియంత్రణకు కృషిచేయాలని కోరారు.

ఈ ఏడాది ఎవరి ఇళ్లలో వారు వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు. ఈ కరోనా మహమారిని మన దేశంలో విజ్రంభించకుండా ఉండాలని ఆ వినాయక స్వామిని కోరుకుంటూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కరోనా వ్యాధి బారిన పడిన వారు త్వరగా కోరుకోవాలని ప్రతి ఒక్కరు సామాజిక దూరం పాటిస్తూ మస్కలు ధరించి బయటకు రావాలని ప్రజలందరూ మంచి ప్రోటీన్స్ వుండే ఆహారాన్ని తీసుకోవాలని అలాగే మట్టి విగ్రహాలను పూజించాలని కాలుష్యాన్ని అరికట్టాలని నానాజీ కోరారు.

ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు తదితరులు హాజరయ్యారు.

## కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులను

# ఉద్యోగులుగా గుర్తించాలి



పంచాయతీ ఈవోకు వినతిపత్రం అందిస్తున్న కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు

చోడవరం : చోడవరం మేజర్ పంచాయతీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ఉద్యోగుల గుర్తించాలని గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సమితి సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం పంచాయతీ ఈవోకు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గత 20 ఏళ్లకు పైగా కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్న ప్రభుత్వం తమకు న్యాయం చేయలేదని, తక్షణం ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని, పనికి తగ్గ వేతనం అమలు , కోవిడ్ కి ట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, ఈశ్వరరావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ బీమా వర్తింపుపై హర్షం

విశాఖపట్నం : ఆర్టీసీ కార్మికులకు కోవిడ్ 19 వర్తింపుపై వై.ఎస్.ఆర్.ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ హర్షం తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.దేవరాజులు, ఉపాధ్యక్షుడు ఎ.వి.వి.ఎస్.నారాయణ, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉప ప్రధాన కార్యదర్శి జి.పి.రావు ఒక ప్రకటన తెలిపారు. ఇటీవల కోవిడ్ బారిన పడి మరణించిన ఉద్యోగులకు 50 లక్షల బీమాకు సంబంధించి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ పథకానికి ఈ నెల 28 నాటికి దరఖాస్తు చేసుకోవాలని సంస్థ ప్రధాన కార్యాలయం ఒక ప్రకటన లో తెలిపింది. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం సంబంధించి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పక్షపాతిగా పనిచేస్తుంది అని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను న్యాయమైన కోర్కెలు పరిష్కరించడానికి వై.ఎస్.ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం వర్తింపుకు కృషి చేసిన రవాణా శాఖ మంత్రి పేర్ని నాని గారికి, ప్రజా రవాణా శాఖ కమిషనర్ ఎం.టి.కృష్ణబాబు, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలిపారు.

# మన దుకాణ్ యాప్ తో ఆన్‌లైన్‌లో చవితి సామగ్రి

## పూలు, పత్రి, ప్రతిమ, ఉండ్రాళ్లతో సహా అన్ని ఇంటికే...



విశాఖపట్నం : ప్రజల అవసరాలను గుర్తించి చేసేదే వ్యాపారం. ఇప్పుడు కరోనా నేపథ్యంలో బయటకు వెళ్లి ఏదైనా కొ నాలంటే..చాలామందికి చచ్చేంత భయం. అది కూడా పండుగ సమయంలో మార్కెట్ కి వెళితే... ఒకటే రద్దీ. భౌతిక దూరం పాటించాలన్నా కుదరదు. ఈ నెల 22 న వినాయక చవితి. పండక్కి ప్రతిమ, పూలు, పత్రులు, ఇంకా ఇతర పూజాసామగ్రి కావా లంటే తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సిందే . అలా వెళితే ... కరోనా వైరస్ సోకుతుందేమోనని చాలామందికి భయం. ఆన్లైన్లో ఈ సరకులన్నీ దొరికితే బాగుణ్ను అనుకునే మహిళలు చాలామంది ఉన్నారు. వారి ఆలోచననలను పసిగట్టిన శ్రీనివాస్, రమేష అనే యువకులు తన స్టార్టప్ కంపెనీ 'మన దుకాణ్ యాప్ ద్వారా వినాయక చవితికి అవసరమైన పూజా సామగ్రి అంతా అందిస్తామని ప్రకటించారు . పూజాసామగ్రికి అయితే రూ .499 రేటు ప్రకటించారు. అందులో మట్టి ప్రతిమ, పసుపు, కుంకుమ, గంధం, ఆకువక్కలు, కర్పూరం, దారం, కథ పుస్తకం, పావు కిలో లడ్డు, కొబ్బరికాయ, సాంబ్రాణి, ఒత్తులు, అక్షంతలు, అరటిపండ్లు, ఎనిమిది రకాల ఇతర పండ్లు, మూడు రకాల పువ్వులు ఇస్తారు. పిండి వంటలతో అయితే రూ.999 ప్యాకేజీ రూ. 999 ప్యాకేజీ అయితే రూ .499 తో ఇచ్చే వస్తువు లతో పాటు అదనంగా కిలో ఉండ్రాళ్లు, 10 బూరెలు, 10 గారెలు, కిలో పులిహొర, అర కిలో చక్కెర పొంగలి, అర కిలో రవ్వ కేసరి ఇస్తామని పేర్కొన్నారు.

## కెఎన్‌పి చక్రవర్తి జన్మదినం సందర్భంగా

# విద్యార్థులకు నిత్యావసరాలు పంపిణీ



సింహాచలం : భారతీయ జనతా పార్టీ SC మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కె ఎన్ పి చక్రవర్తి గారి జన్మదిన వేడుకలు గురువారం స్థానిక మనసు

ఆర్గనైజేషన్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు నిత్య అవసరాలు అందచేశారు ఈ కార్యక్రమం లో భారతీయ జనతా యువ మోర్చా జోనల్ ఇంచార్జ్ మరియు 98వార్డు భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ పేరి శ్రావణ్ కుమార్ గారు మరియు 98వార్డు భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు చొప్ప వెంకటరావు. 98వార్డు భారతీయ జనతా యువమోర్చా ప్రధాన కార్యదర్శి పీతల చిరంజీవి. భారతీయ జనతా యువమోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి శరత్ చంద్ర సాయి. గంటా సూర్య కిరణ్. కృష్ణ చైతన్య తదితర నాయకులు కార్యక్రమం లో పాల్గొన్నారు

# మట్టి వినాయక ప్రతిమలు, మొక్కల పంపిణీ



కృష్ణ జిల్లా: జి.కొండూరు మండలం కోడూరు, కండ్రిక, చిన్న నందిగామ, భీమవరప్పాడు, సీతారామపురం గ్రామాలలో వినాయక చవితిని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ భాగంగా మట్టి వినాయక ప్రతిమలు మరియు పచ్చదనం అనే కార్యక్రమం లో భాగంగా మొక్కల పంపిణీ కార్యక్రమం ఈ రోజు మూడు గంటలకు జరిగింది మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు మరియు కృష్ణాజిల్లా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోయ సుధ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది...

ఈ కార్యక్రమంలో %+%.కొండూరు మండలం ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ పసుపులేటి రమేష్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కరోనా మహమ్మారి వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పేదప్రజలకు తమ పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయని.. మదర్ థెరీసా ను ఆదర్శంగా తీసుకొని ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నియోజకవర్గం స్థాయిలో మహిళలు చేయడం అభినందనీయం అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం లో,వీరంకినరసింహారావు గారు,మన్నె బుల్లిబాబు గారు,చిన నందిగామ నాయకులు విఠల్ గారు,ఈలప్రోలు వెంకటేశ్వర రావు గారు...చంద్రావతి జిల్లా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ సాయిబాబు,యుగంధరి గారు,జిల్లా సభ్యుడుమేడా రామకృష్ణ గారు , విజయలక్ష్మి గారు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు 1500 మొక్కలు మరియు 1500 వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ చేయడం జరిగింది....ఈ సందర్భంగా కోయ సుధ మాట్లాడుతూ

.కొండూరు మండలంలో దాదాపు 8 గ్రామలలో పంపిణీ జరుగుతుంది అని రేపు మైలవరం మండలం మరియు ఇంకా అనేక గ్రామాలలో పంపిణీ జరుగుతుంది అని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు...



రావికమతం మండలం కళ్యాణపు లోవ జలాశయాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. నాడు నేడు కార్యక్రమం లో భాగంగా మేడివాడ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు.
ఈ పర్యటనలో నర్సీపట్నం సబ్ కలెక్టర్ మౌర్య, డిప్యూటీ విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ , మండల విద్యాధికారి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు బాసట



నిత్యావసర వస్తువులు అందజేస్తుస్తున్న దృశ్యం

గాజువాక : ఉక్కు కర్మాగారంలో కోవిడ్ - 19 కారణంగా పనులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఎం.ఎం.ఎస్.ఎం (క్యాసెట్ ప్రిపరేషన్) అధికారులు ఉద్యోగులు బాసటగా నిలిచారు. గురువారం పెద గంట్యాడలో జరిగిన కార్యక్రమంలో 21 మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కరికి 25 కేజీల బియ్యం తో పాటు 12 రకాల కిరానా సామాగ్రిని అందచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిహెచ్ శివరామకృష్ణ, సి.పి.నాయుడు, ఉద్యోగులు ఎం.మాధవరావు, బొండాడ వెంకటేశ్వరరావు, కె.రమణ మూర్తి, బాతు అప్పారావు, సిహెచ్ రాజేష్, ఎస్.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



ఆగస్టు 20 నుండి 26 వరకూ దేశవ్యాప్త ఆందోళనకు పోస్టర్లను ఆవిష్కరించిన మాదవధార సిపిఎం పార్టీ నేతలు. ఈరోజు మాదవధార లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారత దేశ సర్వ సంపదలను విదేశాలకు దానం చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా మాదవధార లో సిపిఎం నేతలు పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజలకు తిండి పెట్టండి, వైద్యం చేయండి, ఉపాధి కల్పించండి అని ఈసందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు పోస్టర్ ను ఆవిష్కరిస్తూ అన్నారు. ఈ డిమాండ్ లతో ఈనెల 20 నుండి 26 వరకూ దేశవ్యాప్తంగా జరిగే ఆందోళన లలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు సనపల రామగోపాల్ , నాయిని బాబు , కూన సత్యానారాయణ, రామారావు, శ్రావణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచం పట్టిన గ్రామాలు

కొయ్యూరు : కొయ్యూరు మండలంలో విషజ్వరాలు వ్యాప్తించాయి. మండలంలోని ప్రతీ గ్రామంలోని ప్రతీ ఇంట్లో ఇద్దరి నుంచి ముగ్గురు వరకు మంచం పట్టారు. వీరికి మలేరియా, టైపాయిడ్, చికెన్ గున్యా వంటి విషజ్వరాలు వ్యాపించాయి. ప్రస్తుతం కరోనా సమయంలో ఇటువంటి విషజ్వరాలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందించలేదనే ఆరోపణలు రావడంతో జ్వరబాధితులు ఇంటి వద్దే ఇబ్బందులు పడుతున్నారు. కొయ్యూరు మండంలోని డౌనూరు, రాజేంద్రపాలెం, యు.చీడిపాలెం, కంఠారం పిహెచ్‌సి పరిధిలో వ్యాధిగ్రస్థులు అధిక సంఖ్యలో ఉన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
'e' Procurement Tender Notice No.09/2020-21/EE-VI/DB/ Dt:19-08-2020

| | | |
|---|---|---|
| 01. Number of Works | : | 12 Nos |
| 02. Value of Works | : | Rs.1,37,79,956/- |
| 03. Down Loading Starting Date | : | 20-08-2020 @ 03.00 PM |
| 04. Down Loading End Date | : | 05-09-2020 @ 03.00 PM |
| 05. Date of Tender Opening | : | 05-09-2020 @ 03.30 PM |

Note:For any other details required in respect of of above Tender Notice, please contact E.E-VI before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in website.
Executive Engineer-VI
స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ | స్వచ్ఛ భారత్
బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

# విజయభాను సంపాదకీయం

## విద్వేషానికి అడ్డుకట్ట

మన దేశంలో అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, విద్వేష పోస్టులను తొలగించకుండా ఫేస్‌బుక్ ఉపేక్ష వహించిం దనే వార్త దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. ఫేస్‌బుక్‌లోని ఉద్యోగులను ఉటంకిస్తూ, ఒక అమెరికన్ పత్రిక ఈ సమాచారాన్ని వెల్లడించింది. విద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులను అనుమతించకూడదనే నిబంధనల ప్రకారం అధికార పక్షానికి చెందిన కొందరి వ్యాఖ్యలను తొలగించాలని ఉద్యోగులు సూచించారు. కానీ ఈ సంస్థలోని పైఅధికారి వారిని వారించారు. అధికార పక్షానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే తమ వ్యాపార అవకాశాలు దెబ్బతింటాయని సంస్థ భావించింది. గతంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా లండన్ కేంద్రంగా ఉన్న కేంబ్రిజ్ అనాలిటికా అనే సంస్థ ఫేస్‌బుక్ సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉపయోగించిందనే ఆరోపణలు వచ్చాయి. ఇతర దేశాలకు చెందిన సంస్థలు మన దేశ రాజకీయాలను ప్రభావితం చేయకుండా కట్టుదిట్టం చేయవలసిన అవసరం ఉన్నది.

ఇతర దేశాలలో కూడా ఫేస్‌బుక్ ఏదో ఒక రాజకీయ పక్షానికి కొమ్ముకాసిన ఆరోపణలున్నాయి. విద్వేష ప్రచారాన్ని ఉపేక్షించిన చరిత్ర ఈ సంస్థకు ఉన్నది. అమెరికాలో గత అధ్యక్ష ఎన్నికల్లో, ఇతర సందర్భాలలో ట్రంప్‌నకు అనుకూలంగా వ్యవహరించింది. ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీకి సంబంధించిన వక్రీకరించిన దృశ్యాలను తొలగించడానికి నిరాకరించింది. అమెరికాలోనే ఈ విధంగా వ్యవహరించిన ఫేస్‌బుక్‌కు వర్ధమాన దేశాల రాజకీయాలలో తలదూర్చడం పెద్దకష్టం కాదు. శ్రీలంకలో 2019 అధ్యక్ష ఎన్నికల సందర్భంగా గోటబయ రాజపక్సకు అనుకూలంగా వ్యవహరించింది. ముస్లిం తీవ్రవాదులు బౌద్ధ వారసత్వ సంపదను ధ్వంసం చేశారనే తప్పుడు చిత్రాలను తొలగించక పోవడం వల్ల హింస చెలరేగి ముగ్గురు మరణించారు. ప్రార్థనాలయాలు, నివాసాలు, వ్యాపార సంస్థల విధ్వంసం సాగింది. ఫిలిప్పీన్స్‌లోనూ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన ఆరోపణలున్నాయి.

సోషల్ మీడియా వల్ల ప్రజల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ విస్తృతమైందనేది వాస్తవం. అయితే ఏ నియంత్రణ లేకుండా- విద్వేష, బూటకపు, అసభ్యకర పోస్టులు రాకుండా ఆయా సంస్థలు స్వచ్ఛందంగా నిరోధించాలి. అయినా ఈ సంస్థలపై నియంత్రణ కూడా ఉండవలసిందే. మితిమీరిన నియంత్రణ వల్ల భావస్వేచ్ఛకు ఆటంకం కలుగుతుందనీ, ప్రభుత్వం తమ వ్యతిరేక పోస్టులను నిరోధించవచ్చుననే భయాలు వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియాను నియంత్రించడానికి ఒక ముసాయిదాను గత ఏడాది డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది.

భిన్నమైన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఈ ముసాయిదాకు తుదిరూపు ఇవ్వాలి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా విద్వేష, తప్పుడు ప్రచారాలు సాగకుండా చూడవలసిందే. విదేశీ సంస్థలు మన రాజకీయాలను ప్రభావితం చేయకుండా జాగ్రత్తపడుతూనే, భావ ప్రకటన స్వేచ్ఛకు ఆటంకం కలుగకుండా సమతుల్యత పాటించాలి.

## మహారాష్ట్రలో 12,900 మంది పోలీసులకు కరోనా

ముంబై: మహారాష్ట్రలో కరోనా మహమ్మారి ఉద్ధృతి కొనసాగుతున్నది. గడచిన 24 గంటల్లో మహారాష్ట్ర పోలీస్‌శాఖలో కొత్తగా 117 మంది పోలీసులకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని అధికారులు తెలిపారు. తాజాగా మరో ఇద్దరు మహమ్మారి వల్ల చనిపోయారు. దీంతో మహారాష్ట్ర పోలీస్‌శాఖలో కరోనా బారినపడిన వారిసంఖ్య 12,877కు చేరింది. ప్రస్తుతం 2,255 మంది పోలీస్ సిబ్బంది చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు 10,491 మంది కోలుకున్నారు. గురువారం వరకు కరోనా వల్ల 131 మంది ప్రాణాలు కోల్పోయారు. మహారాష్ట్రలో ప్రస్తుతం 1,60,728 యాక్టివ్ కేసులున్నాయి. కరోనా బాధితుల సంఖ్య 4,46,881కు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా కరోనాకు 21,033 మంది బలయ్యారు.

## ఢిల్లీలో 2వ సీరో సర్వే.. 29 శాతం మందిలో యాంటీబాడీలు




హైదరాబాద్: దేశ రాజధాని ఢిల్లీలో మూడవ వంత జనాభాలో కరోనా వైరస్ పట్ల యాంటీబాడీలు ఉన్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఢిల్లీలో చేపట్టిన రెండవ సీరోలాజికల్ సర్వే ఫలితాలను ఇవాళ ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యేంద్ర జైన్ ప్రకటించారు. రెండవ సీరో సర్వేలో సుమారు 29.1 శాతం మందిలో యాంటీబాడీలు ఉన్నట్లు గ్రహించామన్నారు.

సౌత్‌ఈస్ట్ జిల్లాలోని ప్రజల్లో అత్యధిక స్థాయిలో రోగనిరోధకశక్తి ఉన్నట్లు గుర్తించారు. జనాభాలో 40 శాతం మందికి వైరస్ యాంటీబాడీలు ఉంటే.. అప్పుడు హెర్డ్ ఇమ్యూనిటీ ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్పినట్లు మంత్రి సత్యేంద్ర జైన్ వెల్లడించారు. ఢిల్లీలో తొలి సీరో సర్వేను ఆగస్టు మొదటి వారంలో నిర్వహించారు. మళ్లీ సెప్టెంబర్, అక్టోబర్ మొదటి వారాల్లో సీరో సర్వేలను నిర్వహించనున్నారు. అయితే రెండవ సీరో సర్వేను ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించినట్లు మంత్రి చెప్పారు. ఈ సర్వే కోసం మొత్తం 15వేల శ్యాంపిళ్లను సేకరించారు.

## ఇద్దరు సౌతాఫ్రికా క్రికెటర్లకు కరోనా పాజిటివ్



జోహాన్నెస్‌బర్గ్: సౌతాఫ్రికా పురుషుల క్రికెట్ టీమ్‌లోని ఇద్దరు ఆటగాళ్లకు కోవిడ్-19 పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వీరిద్దరూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి దూరమవుతారని క్రికెట్ సౌతాఫ్రికా బోర్డు గురువారం వెల్లడించింది.

ఆటగాళ్లు, సహాయక సిబ్బందిపై 50 పరీక్షలు నిర్వహించింది.

ఐతే కరోనా సోకిన ఇద్దరు క్రికెటర్ల పేర్లను మాత్రం బోర్డు వెల్లడించలేదు. ఆగస్టు 18 నుంచి 22 వరకు 32 మంది ఆటగాళ్లతో కూడిన పురుషుల జట్టు శిబిరానికి ముందు కరోనా పరీక్షలు నిర్వహించారు. పాజిటివ్‌గా తేలిన ఆటగాళ్లు ఐసోలేషన్‌లో ఉన్నారు.

## దేశంలో ఒకేరోజు దాదాపు 70 వేల కరోనా కేసులు



న్యూఢిల్లీ: కరోనా మహమ్మారి ఉగ్రరూపం దాల్చింది. వైరస్ పంజా విసరడంతో వేల సంఖ్యలో ప్రజలు కరోనా బారినపడుతున్నారు.

నిన్న 64 వేలకుపైగా కరోనా కేసులు నమోదవగా, ఈ రోజు 69 వేలకుపైగా మందికి కరోనా వైరస్ సోకగా, ఒక్కరోజులో 60 వేల మంది బాధితులు కరోనా నుంచి కోలుకున్నారు. దేశంలో భారీగా కరోనా కేసులు నమోదవుతుండటంతో 28 లక్షల మార్కును దాటాయి.

దేశంలో గత 24 గంటల్లో కొత్తగా 69,652 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఒకేరోజు ఇంత పెద్దసంఖ్యలో పాజిటివ్ కేసులు నమోదవడం ఇదే మొదటిసారి. దీంతో దేశవ్యాప్తంగా కరోనా కేసుల సంఖ్య 28,36,926కు చేరింది. ఇప్పటివరకు నమోదైన పాటివ్ కేసుల్లో 20,96,665 మంది బాధితులు కోలుకోగా, 6,86,395 మంది దవాఖానల్లో చికిత్సపొందుతున్నారు. అదేవిధంగా నిన్న ఉదయం నుంచి ఈరోజు ఉదయం వరకు కరోనా వల్ల 977 మంది కొత్తగా మరణించారు. దీంతో కరోనాతో మరణించిన బాధితులు 53,866కు పెరిగారని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించింది.

**9 లక్షలు దాటిన రోజువారీ పరీక్షలు**

ఒకేరోజులో 9 లక్షలకుపైగా కరోనా పరీక్షలు నిర్వహించామని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఆగస్టు చివరినాటికి ఒక్కరోజులో పది లక్షల మందికి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, నిన్న 9 లక్షలు దాటడంతో లక్ష్యానికి మరింత చేరువయ్యామని తెలిపింది. గత 24 గంటల్లో 60 వేలకుపైగా బాధితులు కోలుకుని డిశ్చార్జీ అయ్యారని వెల్లడించింది.

ఇప్పటివరకు కోలుకున్నవారి సంఖ్య ఇదే అత్యధికమని పేర్కొంది. దీంతో దేశంలో రికవరీ రేటు 73 శాతం దాటిందని తెలిపింది.



**విశాఖజిల్లా శ్రీ సింహాద్రి అప్పన్న ప్రచార సమైఖ్యవారు మాధవధార,పబ్లిక్ పౌర గ్రంథాలయంలో చిన్నపిల్లలు కొరకు భారతదేశ జాతీయ నాయకులు మరియు రాష్ట్ర నాయకులు జీవిత చరిత్ర, వారి యొక్క మంచి స్వభావము, పఠనాశక్తి (చదవడం) పెంపొందించుకునుట కొరకు గ్రంథాలయంలనకు పుస్తకాలు విరాళంగా ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమానికి సమైక్య కార్యనిర్వాహకులు సనపల నారాయణస్వామి, ముఖ్య అతిథి ప్రొ.ఆంధ్రా యూనివర్శిటీ డా.పి.అర్జున్ చేతులు మీదుగా గ్రంథాలయంలో పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జివియంసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.రమణ, ప్రసన్న, షణ్ముఖరావు, ఎన్.రవీంద్రకుమార్, ఎస్.భానుప్రకాష్, లైబ్రేరియన్ పద్మజ, పి.రాంబాబు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.**

**పుస్తకాల వివరాలు : మహాత్మాగాంధీ జీవితచరిత్ర, గౌతమబుద్ధుని జీవిత చరిత్ర, డా.బాబా సాహెబ్ అంబేద్కర్, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, వై.ఎస్.రాజశేఖరరెడ్డి జీవితచరిత్ర మొదలగు కథలు, పుస్తకాలు**

**... శ్రీ సింహాద్రి అప్పన్న ప్రచార సమైఖ్య**
**సెల్ నెం : 98851 49683**

## పంచాంగం

| మాసం : భాద్రపద; తిథి : తదియ రా.2.22; ఉత్తర రా.1.31; ఉ.వ.9.42ల 11.13. | శుక్రవారం 21-08-2020 |
|---|---|

**మేషం :** ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. ఉద్యోగ భద్రత వల్ల భవిష్యత్ పట్ల భరోసా వస్తుంది. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. **వృషభం :** బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. **మిథునం :** దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరట నిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. తొందరపాటు నిర్ణయాల వల్ల కష్టనష్టాలు చవి చూడాల్సి వస్తుంది. **కర్కాటకం :** వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కు కుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకుబడి ఉన్న వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. కుటుం బీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. **సింహం :** పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. స్త్రీలకు పనివారతో ఇబ్బందులు తలెత్తుతాయి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మిత్రులను కలుసుకుంటారు. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచింది. **కన్య :** ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు కలిసి రాగలదు. స్త్రీలకు ఆర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరిస్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. **తుల :** నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. స్త్రీలకు ఆరోగ్యకరమైన సంప్రదింపులు జరుపుతారు.. **వృశ్చికం :** రుణాలు తీరుస్తారు. మీ సంతానం వివాహం, విద్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనుపరుస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. **ధనుస్సు :** ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికంగా ఉంటాయి. దైవ, సేవా కార్యక్రమా లకు సహాయ సహకారాలు అందిస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. **మకరం :** గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలిస్తాయి. స్త్రీల, ఆలోచనలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. **కుంభం :** వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు. గృహ నిర్మాణాలలో స్వల్ప అడ్డంకులు, చికాకులు ఎదుర్కొంటారు. **మీనం** :సత్కాలం ఆసన్నమైంది, మీ ఆలోచనలు, పథకాలు అమలు చేయండి. అనుకున్న పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఉద్యో గస్తులు యూనియన్ కార్య కలాపాల్లో తలమునకలై ఉంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు మంచి స్పందన లభిస్తుంది.

## ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!

సంకీర్తన



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠ వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

### ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.



# జుత్తాడ లో దోమల దినోత్సవం

**- పరిసరాల పరిశుభ్రత ద్వారా సీజనల్ వ్యాధులనుండి రక్షించుకోవాలి - వైద్యాధికారి బి.జగదీష్**


జుత్తాడ లో దోమల దినోత్సవ కార్యక్రమం ప్రారంభిస్తున్న వైద్యాధికారి బి.జగదీష్

చోడవరం : మండలంలోని జుత్తాడ సబ్ సెంటర్ లో ప్రపంచ దోమల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్లో యూనిట్ వైద్యాధికారి బి జగదీష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఇంటి ఆవరణ, నివాస ప్రాంతాల్లో దోమలు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందని, సీజన్లో ఈ సమస్యను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు రామకృష్ణ, నాగేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ మూర్తి, రవి, శ్రీను, విశ్వనాథ్, ఏఎన్ఎంలు శ్రీదేవి, లక్ష్మీ, ఆశా కార్యకర్తలు కుసుమ, అంగన్వాడి కార్యకర్తలు నూకరత్నం, శ్రీ దేవి, ప్రసన్న తో పాటు, మాజీ సర్పంచ్ మల్ల అప్పల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో పేదలకి సహాయపడడం తన పూర్వజన్మ సుకృతము

**కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కందుల నాగరాజు**




విశాఖపట్నం : కష్టకాలంలో పేదలకి సహాయపడడం తన పూర్వజన్మసుకృతమని కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కందుల నాగరాజు అన్నారు. గురువారం జీవీఎంసీ 32వ వార్డ్ పరిధిలో అనారోగ్యంతో మృతిచెందిన ఏ.రత్నం అనే వృద్ధురాలి కుటుంబ సభ్యులకు అంతిమ సంస్కారాల కోసం ఆర్థిక సహాయం చేశారు. ఎప్పటినించో పేదలకు ఇటు వంటి సహాయం చేస్తు న్నానని, భవిష్యత్తులో కూడా చేస్తానని కందుల నాగరాజు తెలిపారు. కరోనా వైరస్ భయంకరంగా వ్యాపిస్తోందని, ప్రజలు చాల జాగ్రత్తలు తీసుకోవాలని, అవ సరం లేకుండా బయట తిరగ వద్దని కందుల విజ్ఞప్తి చేశారు. ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే సేవా తత్పరుడు కందుల నాగరాజు నూరేళ్ళు జీవించా లని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నామని, కష్టకాలంలో తమకు చేసిన సహాయానికి రత్నం కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీవ్‌గాంధీ 76వ జయంతి వేడుకలు



భీమునిపట్నం : ఆధునిక భావాలు,నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్‌గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, భీమిలి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తెడ్డు రామదాసు అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 76వ జయంతి సందర్భంగా గురువారం చిన్నబజార్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం కు పూలదండ వేసి ఘన నివాళుర్పించారు.

రాజీవ్ గాంధీ 1984 అక్టోబరులో దేశ ప్రధానిగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించి.అతి చిన్నవయస్సులో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రికార్డు సృష్టించారని గుర్తుచేశారు.1989 డిసెంబర్ 2 వరకు ప్రధానిగా పని చేసిన రాజీవగాంధీ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ సద్భావన దివాస్ గా పాటిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక భావాలు,నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్‌గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం వి వి సత్యన్నారాయణ( దేవుడు),4వ వార్డు అభ్యర్థి చొక్కా నర్సింగరావు, నిమ్మకాయల పైడి రాజు,రామకృష్ణ, సూ గురునాధ్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీరుకు వైసీపీ నాయకులు నాయుడు పరామర్శ



అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంలో వాలంటీరుగా పనిచేస్తున్న ఎన్ లక్ష్మణ రావు ను వైసిపి నాయకులు కూండ్రపు వెంకునాయుడు గురువారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై, ఆరోగ్యవంతునిగా కోలుకున్న లక్ష్మణరావును ఇంటికి వెళ్ళి నాయుడు పరామర్శించి పళ్లు, ఆర్థిక సహాయం అందజేశారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నిరసన


నిరసన తెలియజేస్తున్న సీపీఎం నాయకులు

గొలుగొండ : గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం, నిమ్మగెడ్డ, గదబపాలెం సచివాలయాల వద్ద సిపిఎం పార్టీ పిలుపుమేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరశిస్తూ నిరసన తెలియజేశారు. ప్లకార్డులు పట్టుకొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. కరోనా కష్టకాలంలో కార్మికులను ఆదుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జి.రాంబాబు, ఎన్.లక్ష్మణరావు, సిహెచ్. రాము తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి ఎమ్మెల్యే సహకారంతో సాయినగర్ కాలనీ, అశోక్‌నగర్ ప్రధాన రహదారికి మోక్షం

**వైసీపీ నాయకుడు అధీప్‌రాజ్ గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు కాసు అంజిరెడ్డి**



పరవాడ : జివియంసి 79వ వార్డు పరిధిలోగల దేశపాత్రుని పాలెం సాయి నగర్ కాలనీ, అశోక్ నగర్ కు వెళ్లే ప్రధాన రహదారి అలాగే రైల్వే ట్రాక్ నుండి అదీప్ రాజ్ గ్రీన్ ఆర్మీ వాకింగ్ ట్రాక్ కు వెళ్లే రహదారి కూడా పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ నిధులతో కాసు అంజి రెడ్డి నేతృత్వంలో రహదారికి మోక్షం కలిగింది.

ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు కాసు అంజి రెడ్డి మాట్లాడుతూ దేశపాత్రునిపాలెం ప్రధాన కూడలి నుండి సాయి నగర్ కాలనీ, అశోక్ నగర్ కు వెళ్లే ప్రజలు రహదారి గోతుల మయం కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడే వారని అన్నారు. గత ప్రభుత్వం కాలనీకి వెళ్లే రహదారిని గాని మౌలిక సదుపాయాలుని గాని పట్టించుకోకుండా తాత్సారం చేశారని దుయ్యబట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ గారు గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలను వెంటపూర్తిచేసే విధంగా నిధులు సమకూర్చారు పేర్కొన్నారు.

దేశపాత్రునిపాలెం ప్రధాన రహదారి నుండి శివారు ప్రాంతాలకు వెళ్లే రహదారులను కాసు అంజి రెడ్డి గారు చొరవ తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పిస్తు న్నారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో లో పప్పు అప్పలరాజు, సీరందాస్ నూకరాజు, పెడాడ అప్పారావు, కె.వెంకటరావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరోనా మహమ్మారి నుండి మానవాళిని ఆ విఘ్నేశ్వరుడే రక్షిస్తాడు..

*- భక్తిశ్రద్ధలతో..ఇంట్లోనే గణపతి పూజలు చేసుకోవాలి*
*- సీఎం జగన్ రాష్ట్రాన్ని.. అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు..*
*- వైసీపీ మాజీ యువజన అధ్యక్షుడు ప్రముఖ సంఘ సేవకులు, ఆధ్యాత్మిక వేత్త విల్లూరి భాస్కరరావు*
*- వినాయక వ్రత కల్ప పుస్తకాలు పంపిణీ.. అవగాహన కార్యక్రమం..*



విశాఖపట్నం : కరోనా మహమ్మారి నుండి మానవాళిని.. ఆ విఘ్నేశ్వరుడే రక్షిస్తాడని.. వైసీపీ మాజీ యువజన అధ్యక్షుడు, ప్రముఖ సంఘ సేవకులు ఆధ్యాత్మికవేత్త విల్లూరి భాస్కరరావు వ్యాఖ్యానించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం, 35 వ వార్డు, దుర్గాలమ్మ దేవస్థానం ముంగిట వినాయక వ్రత కల్ప పుస్తకాలను భక్తులకు పంపిణీ చేశారు. కరోనా మహమ్మారి బారినపడకుండా భక్తులు పూజలు ఎలా చేసుకోవాలో? అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కరోనా విజృంభిస్తోన్న..ఈ ప్రమాదకర పరిస్థితుల్లో వీధుల్లో.. భారీ గణపతి విగ్రహాలు పెట్టి.. భారీగా పూజా కార్యక్రమాలు చేపట్టవద్దని, ఇంట్లోనే భక్తి శ్రద్ధలతో గణపతి పూజలు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతీ ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ.. ఇంట్లోనే గణపతి పూజలు చేసుకోవాలని కోరారు.. సీఎం జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన కొనియాడారు. దీంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం.. అందరూ మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని సూచించారు. ప్లాస్టర్-ఆఫ్-పారిస్ విగ్రహాల వలన.. జలాలు కలుషితం అవుతాయని, పర్యావరణం దెబ్బతింటుందని హెచ్చరించారు. 35 వ వార్డుకు చెందిన.. వైసిపి నాయకులు, కార్యకర్తలు కోవిడ్- 19 నిబంధనలు పాటిస్తూ, భౌతిక దూరం పాటిస్తూ మాస్కులు ధరించి ఈ భక్తి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయండి

కొయ్యూరు : ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ చంద్రకళ, ఆయా గ్రామస్థులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యు.చీడిపాలెం పంచాయతీ పరిధిలోని గొందికోట, ఎండకోట, బంగారుబంద, సంగంవలస, ఈదులబంద, నక్కలమెట్ట, డబ్బాలంక, రేవులకోట, తోటచిలక, బిళ్లపాలెం, వెంమనపాలెం, గోళ్లబంద, తీగలమెట్ట, పాలసముద్రం, నీళ్లవరం, గంగవరం సుమారు 12 గ్రామాలు ప్రజలు జీవిస్తున్నారన్నారు. గత 35 సంవత్సరాలుగా ఆర్ఒఎఫ్ఆర్ భూములు సాగు చేసుకొని బతుకుతున్నారన్నారు. కానీ ఇప్పటి వరకు పట్టాలు ఇచ్చిన దాఖలా లేదన్నారు. ఈ విడతలో అందరితో పాటు ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు వస్తాయని ఎదురు చూశారని, కానీ పంచాయతీలో ఏ ఒక్కరికి పట్టాలు ఇవ్వలేదన్నారు. మారుమూల ప్రాంతం కావడంతో ఎవరు కూడా దరఖాస్తు పెట్టుకోవాలని చెప్పలేదన్నారు. పంచాయతీ వీఆర్వోను వేరొక ప్రాంతానికి డిప్యూటేషన్ వేశారు. అలాగే మా వీఆర్ఎ కొన్ని సంవత్సరాల నుండి కొండగొకిరి పంచాయతీలో డిప్యూటేషన్‌పై వేచి అక్కడే ఉంచేశారన్నారు. మాకు వీఆర్వో, విఆర్ఎ లేక ఇబ్బందిగా ఉందన్నారు.


పూర్తి స్థాయి వీఆర్వో, వీఆర్ఎలను నియమించాలన్నారు. గత ప్రభుత్వం పెట్టిన జన్మభూమి ప్రోగ్రాంలో తహశీల్దార్, సిబ్బంది సుమారు 400 ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలకు దరఖాస్తులు ప్రజలు ఇవ్వడం జరిగిందని, ఈ విడతలో ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు వస్తాయని నమ్మకం పెంచుకున్నామని, తీరా రాకపోవడంతో నిరాశకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఐటిడిఎ పిఒ, ఆర్డీవోలు దృష్టిసారించి ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలని కోరారు.




**27వ వార్డు (పాత) నివాసి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతుకం వలన వికలంగురాలైన లక్ష్మికి గత నాలుగు సంవత్సరాలుగా ప్రతీ నెల నిత్యావసర సరుకులను అందచేస్తున్న సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, సూర్యనారాయణ మూర్తి, కృష్ణ, క్రిష్ణారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.**

# ఆళ్ల ఆధ్వర్యంలో శానిటైజేషన్ పిచికారీ

అనకాపల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు ఆద్వర్యంలో గురువారం ప్రజలు ఎక్కువగా రద్దీగా ఉన్న గవర పాలెం పోస్టాఫీస్ మరియు బ్యాంకులలో పలు చోట్ల శానిటైజర్ పిచికారి నిర్వహించారు. ఈసందర్భంగా ఆళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాద్ ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షులు జానకిరామరాజు, ప్రోత్సాహంతో జీవిఎంసీ సహకారంతో ఈ కార్య క్రమంలో నిర్వహించడం జరిగిందని అన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### - సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నిరసనలు



దేవరాపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పాలన సాగించాలని సిపిఎం డిమాండ్ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండలంలోని చింతలపూడి,గర్సింగి పంచాయతీల పరిధిలో గ్రామగ్రామాన సామాజిక దూరం పాటించి సిపిఎం పార్టీ అద్వర్యం లో గిరిజనులు, పేదలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి సిహెచ్ రాజు మాట్లాడుతూ ,కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత నిరంకుశ పాలన మొదలయ్యిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రవేటికణను పబ్లిక్ సెక్టార్లు ను తెగనమ్మటం, విద్య, వైద్యం కోర్పోరెట్ సంస్థలుకు అప్పగించడం, రైల్వే బ్యాంకింగ్, టెలికాం, ఇన్సూరెన్స్, హెయిర్ ఇండియా వంటి కీలకమైన రంగాలుతో పాటు స్టీల్ ప్లాంట్ వంటి పబ్లిక్ సెక్టార్లును ప్రవేటికరణ చేయడం కోసం పూనుకుందని ఆరోపించారు. పెట్రోలు డీజిల్ ధరలు విపరీతంగా పెంచడంతో పాటు నిత్యావసర ధరలు పెంచుతూ పోతుందని అన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతేనా ఉందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వాలని, కౌలు రైతులకు కార్డులు మంజూరు చేసి రుణాలు మంజూరు చేయాలని, గిరిజన హక్కులుకు రక్షణ కల్పించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాలను కోరారు.

ప్రతి పి హెచ్ సి ల్లో కరోనా,సీజనల్ వ్యాధులకు అవసరమైన వైద్య సిబ్బందిని నియమించి, వైద్య సేవలు అందించాలని, నాన్ షేడ్యూల్డ్ ఎరియాలో గిరిజనులకు జివో నెంబరు 3 ని వర్తింపజేయాలని, చింతలపూడి పంచాయతీకి ప్రత్యేక రేషన్ డిపోను మంజూరు చేయాలని, గర్సింగి పంచాయతీలో పేదలు సాగులో ఉన్న పోడు పారేస్టు భూములుకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో మూలగమ్మి ఎర్రునాయుడు, జె.ఈశ్వరావు, మాదల ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




# ఏటీఎం కార్డుల దొంగ అరెస్ట్



భీమునిపట్నం : ఎటిఎం కార్డుల దొంగ ను అరెస్ట్ చేసినట్లు భీమిలి సి.ఐ జి.శ్రీనివాస్ తెలిపారు.విశాఖపట్నం సిటి డిసిపి ఐశ్వర్య రస్తోగి సూచనలు, సలహాలు మేరకు, నార్త్ ఎ సి పి ఆర్ రవి శంకర్ రెడ్డి పర్యవేక్షణలో భీమిలీ సి ఐ జి శ్రీనివాస్ బృందం బుధవారం మధ్యాహ్నం చలుమూరు వెంకట బాస్కరరావు నేరాలు ఒప్పుకున్న తరువాత భీమిలీ సీ ఐ శ్రీనివాస్ అరెస్ట్ చేసినట్లు గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. భీమిలి పోలీస్ స్టేషన్ లో గురువారం స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా, దత్తిరాజేరు మండలం కన్నాం గ్రామానికి చెందిన చలుమూరి వెంకట భాస్కరరావు డిగ్రీ చదివి ఉత్తీర్ణత కాకపోవడంతో కుటుంబ పోషణ నిమిత్తం గజపతినగరం లో బుక్ షాప్ నిర్వహిస్తున్నాడు. పేకాట, రమ్మీ,క్రికెట్ బెట్టింగ్ వంటి జూదాలకు అలవాటు పడ్డాడు. 2019 ఫిబ్రవరి నెల నుంచి ఈ తరహా నేరాలకు పాల్పడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో 14నేరాలు చేసి జూన్ నెలలో సిసిఎస్ పోలీసులకు చిక్కి 5నెలలు జైలులో ఉన్న కూడా అతడిలో మార్పు రాలేదని తెలిపారు. ఈ ఏడాది జూన్ నెలలో తగరపువలస భీమిలి రోడ్ లోని ఎస్బిఐ ఏటీఎం వద్ద కాపు కాసి బమ్మిడి తమ్మయ్య అనే నిరక్షరాస్య యువకుడి ఏటియమ్ కార్డు మార్చి, అతని పిన్ నెంబర్ను తెలుసుకొని అతడి కార్డు నుండి లక్షా ఇరవై వేలు విత్ డ్రా చేశారు, అలాగే జూలై నెలలో మరగడ అప్పారావు అనే వృద్దుడు ఏటిఎం నుండి డబ్బులు తీయమని భాస్కరరావు ను కోరగా అతనికి సహయ పడినట్లు నటించి అతని పిన్ నెంబరు తెలుసుకొని కార్డు మార్చాడు, అ తర్వాత అతని బ్యాంక్ ఖాతా నుండి ముప్పయి మూడు వేలు విత్ డ్రా చేశాడు. అ తరువాత అదే నెలలో రాయి అరుణ జ్యోతి అనే మహిళ డ్వాక్రా స్వయం సంఘాలకు చెందిన డబ్బులు తీసుకునేందుకు తగరపువలస జాతీయ రహదారి లోని ఎస్బి ఏటిఎం వద్దకు రాగా అక్కడ కాపు కాసిన భాస్కరరావు ఆమెకి ఏటిఎం నుండి డబ్బులు తీయడానికి సహకరించినట్లు నటించి రెప్పపాటు లో ఆమె కార్డు మార్చి వేరే కార్డు ఆమె చేతికి ఇచ్చారు, ఆ సంగతి అరుణ జ్యోతి సుమారు రెండు మూడు రోజుల పాటు గమనించక పోవడంతో ఆమె కార్డు నుండి ఇరవై వేలు వరకు డబ్బులు విత్ డ్రా చేయటమే కాక ఆమె కార్డు ను ఉపయోగించి సుమారు తొంభై వేలు విలువ గల 18 గ్రాముల బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు.

ఇదే తరుణంలో గోపాలపట్నం, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక్కొక్క నేరానికి పాల్పడ్డాడు, తగరపువలస ఏటియమ్ సెంటర్లు వద్ద మోసపోయిన బాధితులు విషయం తెలుసుకొని భీమిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేశారు. ఈ కేసు ను భీమిలి సిఐ జి.శ్రీనివాస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని తగరపువలస ఏటియమ్ సెంటర్లు వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు, ఏటియమ్ వద్ద సీసీ పుటేజీలు సేకరించి, వాటి ద్వారా కాల్ డేటాల ఆధారంగా దర్యాప్తు సాగించారు. చివరకు బుధవారం వచ్చిన విశ్వసనీయ సమచారం మేరకు భీమిలి సిఐ జి శ్రీనివాస్, ఎస్ఐ సంతోష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎం.గాంధీ, కానిస్టేబుల్ ఎన్ జగత్ కిరణ్ లు బుధవారం గజపతినగరం పురిటిపెంట ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగు తున్న చలుమూరు వెంకట బాస్కరరావు ను అదుపులోకి తీసుకుని విచారించగా అతను చేసిన నేరాలు అంగీకరించాడు, వెంటనే అతడు తాకట్టు పెట్టిన 18 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు, ఈ కేసులు ఛేదించడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన భీమిలి సి ఐ జీ శ్రీనివాస్, ఎస్ ఐ ఎస్ సంతోష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎస్ జగత్ కిరణ్, డి యోగేశ్వరరావు లను ఎసిపి నార్త్ ఆర్ రవి శంకర్ రెడ్డి అభినందించారు.

## కరోనా వ్యాధి నివారణకు మీడియా ద్వారా విస్తృతప్రచారం కల్పించాలి

### కింగ్ జార్జ్ ఆసుపత్రి ప్రధానాధికారి డాక్టర్ పీ.వీ.సుధాకర్




విశాఖపట్నం : కరోనా వ్యాధి నివారణకు మీడియా ద్వారా విస్తృతప్రచారం కల్పించాలని కింగ్ జార్జ్ ఆసుపత్రి ప్రధానాధికారి డాక్టర్ పీ.వీ.సుధాకర్ కోరారు. ప్రధానాధికారిగా భాద్యతలు స్వీకరించిన తరువాత జర్నలిస్ట్ అసోసియేషన్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్),విశాఖపట్నం సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు క్లిష్టసమయంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని, మీడియా ద్వారానే వార్తలు ప్రజలకు తెలుస్తున్నాయని కొనియాడారు.పాత్రికేయులకు ఆరోగ్యపరంగా ఎటువంటి సమస్యలు ఎదురైనా తనను సంప్రదించవచ్చని డాక్టర్ సుధాకర్ తెలిపారు.జాప్ అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపత్కాలసమయంలో ప్రాణాలకు తెగించి వైద్యులు,వైద్య సిబ్బంది సేవలందిస్తున్నారని కృత్ఞతలు తెలిపారు.ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గా,కింగ్ జార్జ్ ఆసుపత్రి వైద్యాధికారిగా, విశాఖ జిల్లా కొవిడ్ నోడల్ ఆఫీసర్ గా రాత్రి పగలు విధులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యం కోసం అధికారులను,వైద్యులను సమన్వయంచేసుకుంటూ సమర్థంగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సుధాకర్ కు సింగంపల్లి కృత్ఞతలు తెలిపారు.జాప్ ఉపాధ్యక్షులు జీజడ్ఎస్ సునీల్,వై.ఆర్ ఎస్ ఎస్ రవికుమార్,కార్యనిర్వాహక కార్యదర్శి వీ.ఎస్,జగన్మోహన్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు మదన్ కింతాడ,ఎస్.ఆర్.నాయుడు,సుధాకర్ లు కూడా డాక్టర్ సుధాకర్ ను కలిసి అభినందనలు తెలిపారు.

## అన్నవరం దేవస్థానం ఈవో, పిఆర్వోలకు ప్రత్యేక అభినందనలు తెలిపిన దేవస్థానం ఉద్యోగులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వేంద్ర. త్రినాధ రావు,పిఆర్వో కొండలరావు కి ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వారిచే ఉత్తమ సర్వీసు అవార్డు పొందిన సందర్భంగా అన్నవరం దేవస్థానం ఈవో వి.త్రినాధరావు మరియు పిఆర్వో కొండలరావు లకు దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు మరియు డిప్యూటీ ఈవో ఈరంకి.జగన్నాధరావు, ఏసీ రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్, పాలంకి జగ్గారావు, సూపరింటెండెంట్ దామెర. కృష్ణారావు,ఎల్.శ్రీనివాస్, అనకాపల్లి.ప్రసాద్ మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

సబ్బవరం : మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గండి సన్నిబాబు ఆధ్వర్యంలో గురువారం మూడురోడ్ల కూడలిలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గండి సన్నిబాబు (రాజీవ్‌గాంధీ) స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గండి సన్నిబాబు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టారన్నారు. భారత దేశానికి రాజీవ్‌గాంధీ అనేక సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గండి సన్నిబాబు, గండి అప్పలనాయుడు, వెంకటరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పూలమాలలు వేస్తున్న గండి సన్నిబాబు (రాజీవ్‌గాంధీ

# యాచకులకు పౌష్టికాహార దానం

భీమునిపట్నం : మిత్రమండలి సభ్యులు ఆధ్వర్యంలో గత 19రోజులు నిరంతరాయంగా యాచకులకు పౌష్టికాహార దానం నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రమండలి సభ్యులు మాట్లాడుతూ యాచ కుల పడుతున్న ఆకలి బాధలు తెలుసుకుని 19 రోజులుగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ లో చాపర వేణుగోపాల్ , హరీష్ కుమార్ శ్రీకాంత్, నాబిల్లి శ్రీనివాస్ అధ్వర్యం లో పౌష్టికాహారం 19వ రోజు ఇచ్చినట్లు చెప్పారు. అంతే కాకుండా పౌష్టిక ఆహారం తో పాటు వర్షాలు పడుతుండడంతో తలదాచు కోవటం కష్టం గా వుందని స్నేతుల సహాయం తో గొడుగులు ఇవ్వటం జరిగిందనీ తెలిపారు..వీరికి మరి కొన్ని రోజులు ఆహారం పెడతామని త్వరలో అన్ని సర్దుమణిగి సాదారణ స్థాయికి రావాలని కోరుకుంటున్నామని తెలిపారు. యాచకత్వం ఒక సామాజిక రుగ్మత ప్రభుత్వాలు దీనిని రూపుమాపాల్సిన భాద్యత తీసుకోవాలనీ,ఇప్పటి వరకూ వీరికి సహాయం చేసిన వారందరికీ మా తరపున ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఉదయ్, జాకీ తదితరులు పాల్గొన్నారు.

## చందు ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు పంపిణీ



అనకాపల్లి : మునగపాక మండలం నాగులాపల్లి గ్రామంలో వైసీపీ నాయకులు కాండ్రేగుల చందు ఆద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు గురువారం గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమ లను పూజిం చాలని ఆయన కోరారు. అలాగే కరోనా నేప ధ్యంలో ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ నిబంధ నలను అనుసరించి ఇంట్లోనే పండుగను జరుపు కోవాలని పిలుపు నిచ్చారు.

# కరోనా లాక్‌డౌన్ బాధిత కుటుంబాలకు నెలకు రూ. 6000లు పత్యక్ష నగదు సహాయం కోరుతూ జాతీయ స్థాయిలో సంతకాల సేకరణ

విశాఖపట్నం : కోవిడ్ -19 లాక్‌డౌన్ బారిన పడిన వలస కూలీల కుటుంబాలతో పాటు వ్యభిచారం లో వున్న సెక్స్ వర్కర్స్ మరియు అక్రమ రవాణా నుండి బయటపడిన బాధిత కుటుంబాలకు నేరుగా ప్రత్యక్ష నగదు సహాయం క్రింద ప్రతి నెల రూ 6,000 / - చెల్లించాలి అని డిమాండ్ చేస్తూ కేంద్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ అనేక ఎన్జీఓలు ఈ నెల 17నుంచి నెలరోజుల పాటు దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ తో ప్రచారం ప్రారంభించాయి. ఇందులో భాగంగా మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి లక్ష సంతకాల సేకరణ కార్యక్రం లో ధరణి సంస్థ కూడా పలు పంచుకుంటున్నట్లు సంస్థ కార్యదర్శి బి. హరి తెలిపారు. ఈ సందర్భంగా ధరణి సంస్థ కార్యదర్శి బి. హరి,విముక్తి ఉత్తరాంధ్ర కలెక్టివ్ ప్రతినిధులు మీనా, తదితరులు మాట్లాడుతూ దేశంలో కోట్లాది మంది వలస కార్మికులు, సెక్స్ వర్కర్లు, మానవ అక్రమ రవాణా నుండి బయటపడినవారు, అసంఘటిత రంగ కార్మికులు, వీధి విక్రేతలు మరియు స్వయం ఉపాధి కలిగిన చిన్న వ్యాపార వర్గాలు దేశవ్యాప్తంగా పనిని, ఉపాది ని కోల్పోయారు ఫలితంగా వారు వేతనాలు మరియు జీవనోపాధి కి తగిన ఆదాయం లేనందున నేడు భయంకరమైన ఆర్థిక ఇబ్బందులు, కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఇండియన్ ఎకానమీ మానిటరింగ్ సెంటర్ సర్వే ప్రకారం, దేశంలో షుమారు 12.2 కోట్ల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారని పేర్కొన్నారు. గత నాలుగు నెలలుగా నిరంతర లాక్డౌన్ కారణంగా, ఈ కుటుంబాలు పని మరియు వేతన ఆదాయాలను కోల్పోతున్నాయి మరియు అవసరమైన ఆహార వస్తువులు, వైద్య సంరక్షణ, ఇళ్లకు అద్దె చెల్లింపు మరియు ఇతర అనుబంధ ఖర్చులకు సంబంధించిన ఖర్చులను తీర్చడానికి వారు కష్టపడుతున్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవటానికి, వారు రుణాలు కోసం అధిక వడ్డీ రేట్ల వద్ద వడ్డీని ఎంచుకోవలసి వస్తుంది. ఈ పరిస్థితి కొనసాగితే, ఆకలి మరణాలు పెరుగుతాయి. అంతేకాక, ఫలితంగా మానవ అక్రమ రవాణా, బాండెడ్ లేబర్ పద్ధతులు, బాల్య వివాహం మరియు బాల కార్మికులు సంక్య కూడా అనేక రెట్లు పెరుగుతుంది దీనికి ఫలితం మహిళలు మరియు పిల్లలు మొదటగా వీటికి ప్రభావితమవుతారు. కెనడాలో నెలవారీ 1400 యుఎస్ డాలర్లు, హాంకాంగ్‌లో, 1280 డాలర్లు, జపాన్‌లో 931 డాలర్లు, దక్షిణ కొరియా 820 డాలర్లు, సింగపూర్‌లో 422 డాలర్లు, అమెరికాలో 1200 డాలర్లు ఒకేసారి ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయిన వారికి ఆయా దేశాల ప్రభుత్వాలు నేరుగా బదిలీ చేయబడ్డాయి. ఆయా దేశాల మాదిరిగానే, భారతదేశంలో కూడా, పని మరియు ఉపాది, ఆదాయాన్ని కోల్పోయిన కుటుంబాలకు, కనీసం నాలుగు నెలల కాలానికి, నెలకు రూ 6000 నగదు సహాయం నేరుగా అందించాలని కోరుతున్నాము. పని ,ఉపాది కోల్పోయిన బలహీన మరియు పేదరికంలో వున్న కుటుంబాలను గుర్తించడానికి వీలుగా వారి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డులు, మరియు ఇతర సామాజిక సాక్ష్యాలు మరియు స్థానిక పంచాయతి ల నుండి పొందిన సమాచారం ద్వార అలాగే వ్యభిచారం లో వున్న మహిళలును గుర్తించడానికి రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ లో రిజిస్టర్ కాబడిన వారి జాబితా ద్వారను వారిని గుర్తుంచి నేరుగా బ్యాంకుల ద్వారా నగదు సహాయాన్ని వారి వారి ఖాతాలకు బదిలీ చేయడానికి వీలు కల్గుతుంది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి ఈ కీలకమైన సహాయాన్ని అందించడం ద్వారా, దేశంలో కోటి కుటుంబాలు ఆకలి మరియు పేదరికం నుండి రక్షించబడతాయి. మహారాష్ట్ర రాష్ట్రం ప్రభుత్వం ఆ రాష్ట్రము లో ప్రభుత్వ సహాయక సేవలు, సంక్షేమ పథకాలు మరియు ప్రభుత్వం మరియు ప్రభుత్వేతర సంస్థలు కోవిడ్ సమయంలో అందించిన అత్యవసర సేవలు అందకుండా వున్న అక్రమ రవాణా భాదితులు, వలస కార్మికులు మరియు వ్యభిచారంలో ఉన్న మహిళల పరిస్థితిని ఆ రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకుంది. అందుకే తరచూ ప్రజలు, ప్రభుత్వ నుంచి కూడా వివక్షను ఎదుర్కొనే ఈ వర్గాల అభ్యున్నతికి అవసరమైన చర్యలు చేపట్టి అమ్దరుకు ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ వివద పథకాలు వారికీ నేరుగా అందిస్తూ ఉతర్వులు జారీచేసింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యభిచార లో వున్న మహిళలు, అక్రమ రవాణా భాదిత మహిళలు కు కూడా మహారాష్ట్ర తరహాలో ఆదుకొని తక్షణ సహాయం అందించాలని నాట్సాప్, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న హెల్ప్ సంస్థ,ధరణి సంస్థ, ఇండియన్ లీడర్‌షిప్ ఫోరం (ఇల్ఫాట్), విముక్తి మరయు మి అండ్ మై వరల్డ్ నెట్‌వర్క్ ప్రతేకంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది. నగరంలోని పలు మురికివాడలలో గురు , శుక్రవారాలలో ఈ సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు.

# సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రజాస్వామికవాది ప్రశాంత్ భూషణ్ ను

## కోర్టు ధిక్కార నేరం క్రింద దోషిగా నిర్ధారించడాన్ని వ్యతిరేకించండి

### - విశాఖ పౌర, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన




విశాఖపట్నం : సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రజాస్వామికవాది ప్రశాంత్ భూషణ్ ను కోర్టు ధిక్కార నేరం క్రింద దోషిగా నిర్ధారించడాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ పౌర, ప్రజా సంఘాల నేతలు గురువారం స్థానిక బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రజాస్వామిక హక్కుల నుండి దూరంగా జరుగుతుందనడానికి ఇది ప్రముఖమైన ఉదాహరణగా ఉంది అన్నారు.బ్రిటిష్ వలస పాలకులనుండి అధికారం బదలాయించిన తరువాత దేశంలోని రూపొందించిన రాజ్యాంగం మీద జరుగుతున్న తీవ్రస్థాయి దాడిలో భాగంగా ఇది ముందుకొచ్చిందని వాపోయారు. జులై 2020లో ప్రశాంత్ భూషణ్ చేసిన రెండు ట్వీట్ల (వ్యాఖ్యలు)ను సుప్రీంకోర్టు తానే సుమోటో (స్వయంగా)గా విచారణలోకి తీసుకుందని, అందులోని ఒక వ్యాఖ్యలో గత 6 సంవత్సరాల కాలంగా ఆరెస్సెస్, బీజేపీలు ప్రజాస్వామ్యానికి కలిగించిన విఘాతంపైన అందులో సుప్రీంకోర్టు పాత్రపై ప్రశాంత్ భూషణ్ తన ఆవేదన వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు ఈ విధంగా తన ఉత్తర్వులో పేర్కొన్నది. "భవిష్యత్తులో చరిత్రకారులు గత 6 సంవత్సరాల చరిత్రను నమోదు చేసేటప్పుడు ఎమర్జెన్సీ (అత్యయిక)ని లాంఛనంగానైనా విధించకుండానే ప్రజాస్వామ్యాన్ని ఏవిధంగా ధ్వంసం చేసారో, అందులో సుప్రీంకోర్టు యొక్క పాత్రను, మరీ ముఖ్యంగా గత నలుగురు ప్రధాన న్యాయమూర్తుల పాత్రను పేర్కొంటారు". మరొక వ్యాఖ్య ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి పైన, సుప్రీంకోర్టుని లాక్ డౌన్ చేయడంపై విచారకరమన్నారు. 2009లో ప్రశాంత్ భూషణ్ పై, తెహల్కా పత్రిక ప్రచురణకర్త తరుణ్ తేజ్ పాల్ పైన నమోదైన కోర్ట్ ధిక్కార కేసుని తిరిగి సుప్రీం కోర్టు విచారణ పరిధిలోకి తీసుకున్నది. సుప్రీంకోర్టు కేవలం వర్చువల్ హియరింగ్ నే కొనసాగిస్తున్న ప్రస్తుత సందర్భంలో పాత కేసును కూడా తిరగదోడి ఈ రెండు కేసులను ఒకేసారి చేపట్టింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుని చూసినట్లయితే ప్రస్తుతం ఉనికిలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యానం సుప్రీంకోర్టు యొక్క అధికారానికే భంగం వాటిల్లేటట్లు ఉందని భావించినందున సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుందన్నారు. అందులో ఉన్న వాస్తవం మీద ఆధారపడి చేసినట్లుగా లేదన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ సెంట్రల్ పిల్లరని సుప్రీంకోర్టు బెంచ్ పేర్కొన్నది. ఈ వ్యాఖ్యలు సెంట్రల్ పిల్లర్నే బెదిరించే విధంగా ఉన్నాయని బెంచ్ పేర్కొన్నది. ఈ వ్యాఖ్యలు న్యాయవ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోయే విధంగా నిస్సందేహంగా ఉన్నాయని బెంచ్ పేర్కొంది. అయితే ఇది మరొక ప్రశ్న లేవనెత్తుతున్నది. ఈ వ్యాఖ్యలకే ప్రజలు సుప్రీంకోర్టు పై నమ్మకాన్ని కోల్పోయేటంత బలహీనస్థితిలో కోర్టు ఎందుకు ఉంది అని ప్రశ్న తలెత్తుతుంది సుప్రీంకోర్టు యొక్క ఆధిపత్యానికి సవాలు విసిరి ఆ వ్యవస్థ మకిలి అంటించిన ప్రశాంత్ భూషణ్ కు ప్రజా ప్రయోజనం ప్రజా న్యాయం పేరుతో చట్టం యొక్క బలమైన అంగం కోర్టు యొక్క అధికారాన్ని చూపించాలని భావించినట్లు తెలుస్తుంది. ఈ మురికి వ్యాఖ్యలే న్యాయవ్యవస్థకు మకిలి అంటించే స్థాయికి కోర్టు ఎలా దిగిందనే ప్రశ్న ఇక్కడ ఉదయిస్తుందన్నారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కి చెందిన ప్రశాంత్ భూషణ్ లేవనెత్తిన విషయాలను విచారించి ఉండాల్సిందని, న్యాయవ్యవస్థలో పేరుకుపోయిన మకిలికి గల నిజ కారణాలను వెలికి తీయాల్సింది ఉంది, కానీ బెంచ్ అలాంటి శోధనకు సిద్ధపడలేదు దోషిగా నిర్ధారించడానికి, శిక్ష విధించడానికి గల కారణాలను చెప్పలేదు. ప్రజల యొక్క ప్రజాస్వామిక హక్కులను కాపాడటం ద్వారా బెంచ్ యొక్క గౌరవం పెరుగుతుంది. కాబట్టి ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును విరమించుకొని, మొత్తం వాస్తవాలపైన విచారణ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పౌర, ప్రజాస్వామిక సంఘాల నాయకులు సీపీఐ నగర కార్యదర్శి మార్క్సిస్ట్ అధ్యయన కేంద్రం ప్రతినిధి ఎం. పైడిరాజు, ఇప్టా రాష్ట్ర నాయకుడు ఎం.వెంకటేశ్వ రులు, ఎ.యు.విశ్రాంత ఆచార్యులు కె.పి.సుబ్బారావు, వై.కొండయ్య ఇంసాఫ్ జిల్లా నాయకుడు ఎస్.కె.రెహ్మాన్, ఎం.డి. కదీర్ ఖాన్, డిహెచ్‌పిఎస్ నగర కార్యదర్శి జి.రాంబాబు, ఏఐటీయూసీ ఆటో సంఘం నాయకుడు జి.వామనమూర్తి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎన్.అప్పన్న, ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి వి.అమర్, పిఓడబ్ల్యూ నాయకురాలు నిర్మల,విజయలక్ష్మి,చిల్లర వర్తక సంగం నాయకుడు టి.వి. రావు,మత్యకార్మిక సంగం నాయకుడు వి.నల్లయ్య తదితర పౌర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేడు దేవస్థానం ఆధ్వర్యంలో వన మహోత్సవం






అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో నేడు ఉదయం 9.00 గంటలకు కొండ దిగువ పవర్ హౌస్ వద్ద శ్రీ స్వామివారి గిరిప్రదక్షిణ రోడ్డు నందు 'వన మహోత్సవం' కార్యక్రమమును ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు, గౌ.పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ మరియు ప్రభుత్వ విప్ మరియు తుని నియోజకవర్గ శాసన సభ్యులు దాడిశెట్టి.రాజా ప్రారంభిస్తున్నారు. కావున భక్తులు,గ్రామస్థులు అందరూ వన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావల సిందిగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కోరారు.

# కామ్రేడ్ కృష్ణారావు మృతికి సీపీయం సంతాపం





విశాఖపట్నం : సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎన్.కృష్ణారావు గారు నిన్న రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, జిల్లా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.కోటేశ్వరావు, బి.జగన్‌లు ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళ్ళు ఆర్పించి వారి మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా లోకనాధం మాట్లాడుతూ కృష్ణారావు షిప్‌యార్డులో ఉద్యోగం చేస్తూనే పార్టీ కోసం ఎంతో అంకిత భావంతో పని చేశారన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపులు, కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొనేవారని, అప్పగించిన పనులు తూచతప్పకుండా నిర్వహించేవారన్నారు. తోటి వారితో ఎంతో క్రమశిక్షణతో మెలిగే వారన్నారు. పార్టీ సాహిత్యాన్ని కార్యకర్తలకు, నాయకులకు అందించడంలోను, వారిపట్ల ఎంతో గౌర్వంతో వుండేవారని, ఆయన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించడానికి పట్టువిడవకుండా ప్రయత్నం చేసేవారన్నారు.

### అల్ట్రాటెకు 1.2 మిలియన్ మెట్రిక్ టన్నుల రెడ్ మడను సరఫరా చేయనున్న హిందాల్కో

విశాఖపట్నం : సర్క్యులర్ ఎకనమీకి తోడ్పాటునందిస్తూ అల్యూమినియం మరియు కాపర్ ఉత్పత్తిలో అంతర్జాతీయంగా అగ్రగామి హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఇప్పుడు భారతదేశంలో సిమెంట్ మరియు కాంక్రీట్ ఉత్పత్తిలో అతిపెద్ద తయారీదారునిగా నిలిచిన అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ తో అవగాహన ఒప్పందం (ఎంఓయు)ను చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ప్రతి సంవత్సరం 1.2 మిలియన్ మెట్రిక్ టన్నుల రెడ్ మడ్ (దీనినే బాక్సైట్ అవశేషాలు అని కూడా పిలుస్తారు)ను భారతదేశంలోని ఏడు రాష్ట్రాలలో ఉన్న 14 అల్ట్రాటెక్ ప్లాంట్లకు సరఫరా చేయనుంది. తద్వారా ప్రపంచంలో 100 % రెడ్ వుడ్ ను వినియోగించుకుంటున్న మొట్టమొదటి కంపెనీగా హిందాల్కో నిలుస్తుంది.

# శ్రీ సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ.26.48 లక్షలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు గురువారం నిర్వహించారు.సత్యదేవుని హుండీల ఆదాయం రూ. 26,48,862/- (ఇరవై ఆరు లక్షల,నలభై ఎనిమిది వేల,ఎనిమిది వందల అరవై రెండు రూపాయలు) రాగా వెండి 225 గ్రాములు లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధ రావు, డిప్యూటీ ఈవో ఈరంకి జగన్నాధరావు, ఏసి రమేష్‌బాబు, ఛైర్మన్ ఐ.వి. రోహిత్, ఏఈవోలు భ్రమరాంబ, బండారు సత్యవతీ దేవి, పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్స్ అనకాపల్లి ప్రసాద్, పెండ్యాల భాస్కరరావు, లక్ష్మణస్వామి, మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, వ్రత పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన భృతి కోసం కళాకారుల నిరాహార దీక్ష

### -జీవీఎంసీ ఎదురు గాంధీ విగ్రహం వద్ద కోలాహలం

### - వంగపండు, కొసనా చిత్రాలకు నివాళులు - ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కళాకారులు



విశాఖపట్నం : వినోదం పంచే కళాకారుల జీవితాలు విషాదంలో చిక్కుకున్నాయి. కరోనా నేపథ్యంలో గత ఐదు నెలలుగా సాంస్కృతిక ప్రదర్శనలు లేక ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న తమను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కళాకారులు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ జీవీఎంసీ ఎదురు గాంధీ విగ్రహం ఎదుట ఒకరోజు రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఘంటసాల స్పోర్ట్సండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు సారధ్యం వహించిన ఈ దీక్షలో పేద, వృత్తి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఏడాది మార్చిలో లాక్‌డౌన్ ప్రకటించిన తర్వాత అనారోగ్య కారణాలతో మృతి చెందిన ప్రఖ్యాత ప్రజాకవి, గాయకుడు ఉద్యమాల చెండు వంగపండు, కవి, రచయిత, నాటకకర్త కొసనా చిత్రపటాలకు పుష్పమాలలు వేసి నివాళు లర్పించారు.

అనంతరం చేపట్టిన దీక్షను తిరుమల రావు ప్రారంభిస్తూ రాష్ట్రంలోని 13 జిల్లాల కళాకారుల తరపున తాము ఈ దీక్ష చేపట్టామన్నారు. కోవిడ్-19 లాక్ డౌన్, తదనంతర పరిణామాల వల్ల రాష్ట్రంలోని సంప్రదాయ, జానపద, వృత్తి కళాకారులకు పూట గడవడమే కష్టంగా ఉందన్నారు. ఈ గడ్డు పరిస్థితుల నుంచి కళాకారులను ఆదుకొని జీవన భృతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గత డిసెంబరులో జరిగిన భీమిలి ఉత్సవ్ ప్రదర్శల్లో పాల్గొన్న కళాకారులకు గౌరవ వేతనం ఇప్పటివరకూ చెల్లించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

పేద కళాకారులకు జీవన భృతి కల్పించాలి, కుటుంబానికి హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలి.

అర్హులైన కళాకారులకు పక్కాగృహాలు ఇప్పించాలి, వృద్ధ వృత్తి కళాకారులకు నెలవారీ పింఛను ఇప్పించాలి, పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకూ కళాకారులకు రేషన్ ఇవ్వాలి, కోవిడ్-19 బారిన పడ్డ కళాకారులకు మెరుగైన వైద్య సహాయమందించాలి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ ద్వారా సంప్రదాయ కళాకారులకు కరోనా భృతి కల్పించాలి, కళాకారులకు దూరదర్శన్, రేడియో ఇతర మాధ్యమాలలో భృతితో కూడిన అవకాశాలిచ్చి ఆదుకోవాలి, ప్రభుత్వం కళాకారులకు బకాయి పడ్డ రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) నిధులతో ఆయా సంస్థలు కళాకారులకు జీతాలతో కూడిన ఉపాధి కల్పించాలి వంటి డిమాడ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించి తమ డిమాండ్లతో నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు, ప్రజా గాయకుడు దేవీశ్రీ, డి.రుద్రప్రసాద్, పరవస్తు సూరి, ఎరుపల్లి నూకరత్నం, పి.శ్యామ్ సుందర్, ప్రజా నాట్య మండలి ఉపాధ్యక్షులు వై.అప్పారావు, బొడ్డేటి జగత్ రావు, రవితేజా, కృష్ణ కిషోర్, ఎస్.నాగేశ్వరరావు, ఉప్పిలి శ్రీకాంత్, మిమిక్రి శ్రీనివాస్, పిడుగు సావిత్రి, శశికళ, ఉప్పిలి సీత, వికె రాజు, పి.రాము, పి.కోటేశ్వరరావు, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర జలశక్తి మంత్రికి కరోనా పాజిటివ్

దిల్లీ: దేశంలో కరోనా కేసుల తీవ్రత పెరుగుతూనే ఉంది. దీంతో కరోనా బారిన పడుతున్న ప్రముఖుల జాబితా కూడా పెరుగుతోంది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కరోనా బారిన పడ్డారు. తనకు కరోనా సోకినట్లు ఆయన ట్విటర్ ద్వారా తెలియజేశారు. "నాలో స్వల్పంగా కరోనా లక్షణాలు ఉండటంతో పరీక్షలు చేయించుకున్నాను. ఫలితాల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వైద్యుల సూచన మేరకు ఆస్పత్రిలో చేరతున్నాను. గత కొద్ది రోజులుగా నన్ను కలిసిన వారందరు పరీక్షలు చేయించుకొని, ఐసోలేషన్‌లో ఉండండి. అందరు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి" అని ట్వీట్ చేశారు. అయితే మంత్రి రెండు రోజుల క్రితం హరియాణా-పంజాబ్ రాష్ట్రాల నీటి పంపకాల విషయమై సమీక్షా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో హరియాణా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ఆయన గుడ్‌గావ్‌లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. ఈ నెల మొదట్లో హోం మంత్రి అమిత్ షా కరోనా బారినపడ్డ సంగతి తెలిసిందే. ఆయనతో పాటు ఆయుష్ శాఖ మంత్రి శ్రీపద్ నాయక్, వ్యవసాయ శాఖ మంత్రి కైలాష్ చౌధురి, ఇంధన శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో పాటు ఆరోగ్య శాక కార్యదర్శి లవ్ అగర్వాల్‌లకు కూడా కరోనా బారిన పడ్డారు.

### అమరావతి టూర్‌కి అనుమతివ్వండి : రఘురామ



దిల్లీ: అమరావతి పర్యటనకు అనుమతివ్వాలని ఎంపీ రఘురామకృష్ణ రాజు ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు డీజీపీ గౌతమ్ సవాంగ్‌కు ఆయన లేఖ రాశారు. ఈనెల 24న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అమరావతి ప్రాంతంలో పర్యటించాలని భావిస్తున్నానని పేర్కొన్నారు.

కరోనా నిబంధనలు పాటిస్తూ పర్యటిస్తానని.. అనుమతి ఇవ్వాలని ఎంపీ కోరారు.


## సోనూకు రోజుకు 32వేల రిక్వెస్టులు!

ముంబయి: కరోనా వైరస్, లాక్‌డౌన్ కారణంగా ఎంతోమంది వలస కూలీలకు సాయం చేశారు బాలీవుడ్ నటుడు సోనూసూద్. సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సులు, రైళ్లు, విమానాల ద్వారా వందల మందిని సొంతూళ్లకు చేర్చారు. అక్కడితోనే ఆయన సాయం ఆగిపోలేదు. ఇప్పటికీ 'సోనూ సాయం చేయండి' అని సామాజిక మాధ్యమాల వేదికగా కోరడం ఆలస్యం వారి పరిస్థితిని బట్టి వెంటనే రంగంలోకి దిగిపోతున్నారు. ఇలా రోజూ సోనూసూద్‌కు ఎన్ని విన్నపాలు వస్తున్నాయో తెలుసా? ఒకటి కాదు.. రెండు కాదు.. దాదాపు 30వేల మంది సాయం కోసం సోనూను అభ్యర్థిస్తున్నారట.

తాజాగా ఈ విషయాన్ని వెల్లడించిన సోనూసూద్, వేల సందేశాల వచ్చి పడుతున్న నేపథ్యంలో కొన్నింటిని గుర్తించలేకపోతున్నానని, వాళ్లకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "మెయిల్స్-1137, ఎఫ్.బి.మెస్సెంజర్స్-19,000, ఇన్‌స్టా మెస్సేజ్‌లు-4812, ట్విటర్ మెస్సేజ్‌లు-6741 ఈరోజు సాయం కోసం వచ్చిన సందేశాలు. వీలైనంత ఎక్కువ మందికి సాయం చేస్తున్నా. ఒక్క మనిషి అందరికీ సాయం అందించడం సాధ్యం కాకపోవచ్చు. అయినా కూడా నా ప్రయత్నం నేను చేస్తున్నా. ఎవరినైనా గుర్తించలేకపోయి ఉంటే క్షమించండి" అని ట్వీట్ చేశారు.

ఇటీవల వర్షాల కారణంగా ఇంటిని, పుస్తకాలను కోల్పోయిన ఛత్తీస్‌గఢ్ బాలికకు సాయం చేస్తానని ప్రకటించారు. 'సోదరి కన్నీళు తుడిచేందుకు పుస్తకాలు, ఇల్లు కొత్తవి వస్తాయి' అని ట్వీట్ చేశారు. కేవలం సాయం చేయడమే కాదు, కొందరు ఆకతాయిలు చేసే సరదా సందేశాలకు కూడా అదే స్థాయిలో సమాధానం ఇస్తున్నారు సోనూ. ఇటీవల ఓ వ్యక్తి "సోనూ సర్.. సెప్టెంబరు 20న నా భార్య తాత, నాన్నమ్మలను చూసేందుకు రాజస్థాన్ వెళ్లాలనుకుంటున్నా. దయ చేసి కారు పంపగలరు. నేనే స్వయంగా నడుపుకొంటూ వెళ్తా" అని ట్వీట్ చేయగా సోనూ స్పందిస్తూ.. 'ఎందుకు సొంతంగా నడుపుకొంటూ వెళ్లడం. నేను వచ్చి డ్రైవ్ చేస్తా. మీకు ఏ కారు కావాలి. నువ్వు ఎంత ఏసీలో ప్రయాణిస్తావో చెబితే అంత ఏసీలో వెళ్దువుగానీ.."అంటూ ట్వీట్ చేశారు.

# చరణ్ భావోద్వేగ వీడియో



చెన్నై: కరోనాతో పోరాడుతూ చెన్నై ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుప్రసిద్ధ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆరోగ్యం ఇంకా ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆయన తనయుడు ఎస్పీ చరణ్ వివరించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఎస్పీబీ ఆరోగ్యంపై హెల్త్ అప్‌డేట్‌ను అభిమానులతో పంచుకున్నారు.

"అందరికీ నమస్కారం.. నాన్నగారి ఆరోగ్యం ఇంకా ఆందోళనకరంగానే ఉంది. ఎలాంటి పురోభివృద్ధి లేదు. అందుకే నేను తరచూ అప్‌డేట్ ఇవ్వడం లేదు. అభిమానులు, శ్రేయోభిలాషులు చేస్తున్న ప్రార్థనలు ఆయన త్వరగా కోలుకునేలా చేస్తాయన్న నమ్మకం ఉంది.

నాన్న ఆరోగ్యం కుదుటపడాలని సామూహిక ప్రార్థనలు చేస్తున్న చిత్ర పరిశ్రమకు, సంగీత విభాగానికి చెందిన వారికి, దేశ ప్రజలకు ధన్యవాదాలు. మీరు మాపై చూపిస్తున్న ప్రేమ, ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. తమిళంలో మాట్లాడుతూ గద్గద స్వరంతో భావోద్వేగానికి గురయ్యారు. మరోవైపు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కోలుకోవాలని గురువారం సాయంత్రం 6 గంటలకు అటు చిత్ర పరిశ్రమ వర్గాలు, ఇటు ఎస్పీబీ అభిమానులు, శ్రేయోభిలాషులు సామూహిక ప్రార్థనలు చేయనున్నారు.

# తిరుపతిలో అర్ధరాత్రి చిరుత దాడి

తిరుపతి: చిత్తూరు జిల్లాలోని శేషాచల అడవుల్లో చిరుత హడలెత్తిస్తోంది. ఇటీవల తిరుమల వెళ్తున్న వారిపై దాడి చేసిన చిరుత అర్ధరాత్రి అలిపిరి- చెర్లపల్లి రహదారిపై వెళ్తున్న ద్విచక్రవాహనదారుడిపై దాడి చేసింది. చిరుత దాడి నుంచి స్వల్ప గాయాలతో బయటపడ్డ యువకుడు ఎమ్మార్‌పల్లి పోలీసులకు సమాచారమందించాడు. వెంటనే స్పందించిన పోలీసులు యువకుడికి చికిత్స అందించి అతని ఇంటి వద్ద వదిలిపెట్టారు. నాలుగు నెలలుగా జనసంచారం తగ్గడంతో అటవీ జంతువులు రోడ్లపైకి వస్తున్నాయని, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచించారు.

# రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి

**- ఉద్యోగుల సంక్షేమం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం**

**- డిప్యూటీ సీఎం ధర్మాన ను కలిసిన పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు**



అమరావతి: రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయాన్ని తీసుకువచ్చే పలు శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలంటూ ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులను కోరారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర రెవిన్యూ మరియు స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ని గౌరవ పూర్వకంగా కలిసిన స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ లోని పలు ఉద్యోగ సంఘాలు ఆ శాఖలోని గెజిటెడ్ ఆఫీసర్ల అసోసియేషన్, సబ్ రిజిస్ట్రార్లు, శాఖ ఉద్యోగుల అసోసియేషన్ సంయుక్తంగా ముద్రించిన ప్రత్యేక డైరీని ఆవిష్కరించిన కృష్ణదాస్. ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తీసుకొచ్చే శాఖలో పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతికి దోహదం చేస్తున్నారంటూ ఉద్యోగులను ప్రశంసించిన ఉప ముఖ్యమంత్రి ఉద్యోగుల సంక్షేమం, శ్రేయస్సుకోసం ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని శాఖలో జవాబుదారీతనం, పారదర్శకత కోసం మరింత కృషి చేయాలని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ కోరారు.

# బ్యాటరీతో నడిచే రైలు ఇంజిన్

లుథియానా: ఇంధన వ్యయాన్ని తగ్గించి బ్యాటరీతో పని చేసే రైలు ఇంజిన్‌ను లుథియానా రైల్వేస్టేషన్ ఇంజినీర్లు అభివృద్ధి చేశారు. అతి తక్కువ సమయంలోనే బ్యాటరీతో నడిచే ఎలక్ట్రిక్ రైలు ఇంజిన్‌ను అభివృద్ధి చేసి సత్తా చాటారు. హైవోల్టేజీ బ్యాటరీ సాయంతో గరిష్ఠంగా 15కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ట్రాక్‌పై పరుగులు పెడుతోంది.

కేవలం ఒక నెల వ్యవధిలోనే ఎలక్ట్రిక్ ఇంజినీర్ల బృందం అధునాతన తక్కువ విద్యుత్ వినియోగ ఇంజిన్‌ను విజయవంతంగా అభివృద్ధి చేశారు. 40 ఏళ్లనాటి పని చేయని ఎలక్ట్రిక్ ఇంజిన్‌ను ఇంజినీర్లు ఆధునిక యూనిట్‌గా మార్చారు. ఇది పరిమిత విద్యుత్ సరఫరాపై నడుస్తుందని, సమర్థంగా పని చేస్తుందని ఇంజినీర్లు తెలిపారు. ఈ బ్యాటరీలు 40 నిమిషాల్లో వాటంతట అవే పూర్తిగా ఛార్జ్ అవుతాయని సీనియర్ ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజినీర్ స్వరూప్ తెలిపారు. దీనివల్ల కాలుష్యం ఉత్పన్నం అవదని, ఖర్చు కూడా భారీగా తగ్గుతుందని తెలిపారు.

ఇంజినీర్లు కొత్తగా అభివృద్ధి చేసిన ఈ ఇంజిన్ విద్యుత్ సమస్యల్ని పరిష్కరిస్తుందని లుథియానా రైల్వేస్టేషన్ డైరెక్టర్ తరుణ్‌కుమార్ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ కింద మొదటి ప్రాజెక్టుగా బ్యాటరీని రూపొందించేందుకు ఎలక్ట్రిక్ ఇంజినీర్ల నిపుణుల బృందాన్ని నియమించగా వారు విజయవంతంగా దాన్ని పూర్తి చేశారని ఆయన చెప్పారు. రైల్వే ట్రాక్‌ల మీదుగా వెళ్లే హైటెన్షన్ వైర్ పరికరాల పనిని నిర్వహించడంతో సహా రోజువారీ పనులకు ఈ ఇంజిన్‌తో నడిచే రైలు ఉపయోగపడనుంది. రైల్వే ట్రాక్‌లపై షంటింగ్ పనులను పూర్తి చేయడానికి, డీజిల్ ఇంజిన్ల పనిని తగ్గించడానికి ఈ బ్యాటరీ ఇంజిన్ సహాయకారిగా ఉంటుందని ఇంజినీర్లు తెలిపారు. రైలు బోగీని ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశం తరలించేదుకు కూడా ఇది ఉపయోగపడనుంది. ఈ బ్యాటరీ సహాయంతో నడిచే రైలు వేగాన్ని పెంచేందుకు ఇంజినీర్లు కృషి చేస్తున్నారు.

# పర్యాటకంగా తాండవ జలాశయం అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్**



విశాఖపట్నం (నాతవరం) : తాండవ జలాశయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ పేర్కొన్నారు. గురువారం ఆయన నర్సీపట్నం సబ్ కలెక్టర్ మౌర్యతో కలిసి తాండవ జలాశయం సందర్శించారు. కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ జలాశయ ప్రాంతం అభివృద్ధి పై మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ గారితో చర్చిస్తామన్నారు.

అంతకు ముందు నాతవరంలో సచివాలయ భవనాల రైతు భరోసా కేంద్రం నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణాలు జాప్యంపై అధికారులను ప్రశ్నించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తాండవ జలాశయం ప్రాంతంలో బోట్ షికార్ ఏర్పాటుకు అవకాశాన్ని పరిశీలిస్తామన్నారు. దేవుని దయతో జలాశయం నిండి ఉందని ఈ సంవత్సరం పంటలు 15 శాతం అధిక దిగుబడి ఎక్కువ రాగలదని అంచనా వేశారు. మాధవ్ నగరానికి చెందిన ఆయకట్టు దారులు తమ గ్రామం నిర్వాసితులకు ఇచ్చిన పట్టాలు ఆధారంగా పాస్ పుస్తకాలు అందించి బ్యాంకు రుణాలు పొందే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలాశయం డి.ఈ. రాజేంద్ర కుమార్, పి ఆర్ డి ఈ ప్రసాద్ రావు, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



# మీ ప్రశంసలకు కృతజ్ఞతలు మోదీజీ : ఎంఎస్ ధోని



న్యూ ఢిల్లీ : ఆగస్టు 15న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హృదయపూర్వక లేఖ రాశారు. ఈ లెటర్‌ను ధోని గురువారం ట్విట్టర్‌లో షేర్ చేస్తూ ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. 'ఒక కళాకారుడు, సైనికుడు, క్రీడాకారుడు ప్రశంసలను కోరుకుంటాడు.

వారి కృషి, త్యాగం అందరిచేత గుర్తించబడి, ప్రశంసించబడుతోంది. పీఎం నరేంద్రమోదీ.. మీ ప్రశంసలు, శుభాకాంక్షలకు ధన్యవాదాలు' అని ధోని ట్వీట్ చేశారు. 'మీ ట్రేడ్‌మార్క్, నిస్సంకోచమైన శైలితో మీరు మొత్తం దేశానికి ఉద్వేగభరితమైన చర్చా కేంద్రంగా మారడానికి సరిపోయే వీడియోను పంచుకున్నారు. 130 కోట్ల మంది భారతీయులు నిరాశ చెందారు.

కానీ మీరు భారత క్రికెట్ కోసం చేసిన అన్నిటికీ కృతజ్ఞతలు' అని ప్రధాని మోడీ రెండు పేజీల సుదీర్ఘ లేఖలో రాశారు. అన్ని ఫార్మాట్లలో భారత్‌కు కెప్టెన్‌గా నిలిచిన అత్యంత విజయవంతమైన ఆటగాడిగా ధోని నిలిచాడు. అతను 90 టెస్టులు, 350 వన్డేలు, 98 టీ20లు ఆడాడు. భారతదేశం తరపున ఆడిన గొప్ప క్రికెటర్లలో ఒకరిగా చరిత్ర సృష్టించాడు. ధోని చివరగా న్యూజిలాండ్‌తో జరిగిన 2019 ఐసీసీ ప్రపంచ కప్ సెమీస్‌లో ఆడాడు.

రాబోయే ఐపీఎల్‌లో ధోని చెన్నై తరపున కెప్టెన్‌గా ఆడనున్న సంగతి తెలిసిందే.

# స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 పరిశుభ్ర నగరాల పోటీలో

# విశాఖ నగరానికి 9 వ స్థానం





- **స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 ఫలితాలు విడుదల చేసిన కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి హరదీప్‌సింగ్‌పురి**
- **భారతదేశంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 నందు 4242 నగరాల మధ్య పోటీలో విశాఖనగరానికి 9 వ స్థానం.**
- **విశాఖ నగర ప్రజల సహకారంతోనే జాతీయ స్థాయిలో 9 వ ర్యాంకు.**

**- జివియంసి కమిషనర్ డా. జి. సృజన**




విశాఖపట్నం : భారతదేశం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ ప్రగతిలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 నందు 4242 నగరాల మధ్య జరిగిన పోటీలో విశాఖ నగరానికి 9 వ స్థానం లభించడం, విశాఖ నగర ప్రజల సహకారంతోనే సాదించడమైనదని, ఈ విజయం విశాఖ ప్రజలదేనని, గతేడాది ర్యాంకు కంటే జి.వి.యం.సి. ఇప్పుడు మెరుగైన స్థానం సాదించినందుకు చాలా సంతోషంగా వున్నదని జి.వి.యం.సి. కమీషనర్ డా. జి. సృజన తెలిపారు. భారతదేశంలో 2014 నుండి స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద జాతీయ స్థాయిలో నగరాల మధ్య పోటీ జరుగుతుందని, స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 యొక్క ఫలితాలను కేంద్ర గృహ, పట్టణాభివృద్ది శాఖా మంత్రి హరదీప్ సింగ్ పురి గురువారం సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేసారని కమీషనర్ తెలిపారు. ఈ ఫలితాలలో విశాఖపట్నానికి 9 వ ర్యాంకు లభించిందని, ఈ సర్వేలో గల అన్ని ప్రామాణికాలలో 600 మార్కులకు గాను విశాఖపట్నానికి 4918.44 మార్కులు లభించగా అందులో డాక్యుమెంటేషన్ కేటగిరీలో 1188.88 మార్కులు, సర్టిఫికేషన్ కేటగిరీలో 1100 మార్కులు, డైరెక్ట్ అబ్జర్వేషన్ కేటగిరీలో 1468.85 మార్కులు, ప్రజల అభిప్రాయ సేకరణ కేటగిరీలో 1160.71 మార్కులు సాధించడమైనదని కమీషనర్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 కావలసిన అన్ని ప్రామాణికాలు పొందుపరచడంలో జి.వి.యం.సి. యంత్రాంగం పూర్తి స్థాయిలో కృషి చేసిందన్నారు. ప్రత్యక్ష పరిశీలన, చెత్త రహిత నగరాల రేటింగు, వ్యర్థాలను వేరు చేయడం - ప్రాసెస్ చేయడం, పౌరుల అభిప్రాయం ఓటింగ్ గల అంశాలపై జి.వి.య.సి. మెరుగుపడిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ఒకటవ లీగ్ (ఏప్రిల్ నుండి జూన్ 2019) నందు పొందుపరచవలసిన డాక్యుమెంటేషన్, స్వచ్ఛతా యాప్ డౌన్లోడ్ ప్రక్రియలో 300 పాయింట్లు కోల్పోయామని, వీటిని సంపాదించినట్లయితే, తప్పకుండా విశాఖపట్నం టాప్ -5 ర్యాంకులో ఉండేదని కమీషనర్ వ్యక్తం చేసారు. , చెత్త రహిత నగరంగా జి.వి.య.సి. 3 స్టార్ రేటింగును ఈ సంవత్సరం సాదించిందని కమీషనర్ వ్యక్తం చేశారు.

**జివియంసి యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు :-**

స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 పనులు నిర్వహణలో ప్రత్యేకతను కనబరచిన జి.వి.యం.సి అధికారులకు, ముఖ్యంగా అదనపు కమీషనర్ డా. వి. సన్యాసి రావుకు, ప్రధాన వైద్యాధికారి డా. కె.ఎస్. ఎల్. జి. శాస్త్రికి, జోనల్ కమిషనర్లకుల మరియు సహాయ వైద్యాధికారులకు, ప్రజారోగ్య విభాగ బృందానికి కమీషనర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుటలో నిరంతరం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులకు, సహకరిస్తున్న విశాఖ నగర ప్రజలకు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లకు, నివాసిత సంక్షేమ సంఘాలకు కమీషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్ 2021 నకు కావలిసిన పూర్తి స్థాయి పనులు జరుగుతున్నాయని, ఈ ఫలితాల స్ఫూర్తితో స్వచ్ఛ సర్వేక్షణ్ 2021 లో జి.వి.యం.సి మరింత మెరుగైన స్థానం సాధించుటకు కృషి చేస్తుందని, దానికి ముఖ్యంగా ప్రజల సహకారం ఎంతో అవసరమని కమీషనర్ తెలిపారు. గత సర్వేక్షణ్ లో గుర్తించిన లోటు పాట్లను సరిదిద్దుకొని స్వచ్ఛ సర్వేక్షణ్ 2021 లో ఉత్తమ స్థానం జి.వి.యం.సి. సాధిస్తుందని అన్నారు. విశాఖపట్నం 9 వ స్థానం పొందుటలో సహకరించిన పతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు కమీషనర్ తెలిపారు.

# విశాఖ అభివృద్ధిలో నాడు వైఎస్సార్.. నేడు సీఎం వైఎస్ జగన్ మాత్రమే

**అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్**




విశాఖపట్నం : విశాఖ అభివృద్ధిలో నాడు వైఎస్సార్..నేడు సీఎం వైఎస్ జగన్ మాత్రమే కనిపిస్తారని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. వైఎస్సార్ హయాంతో పాటు నేడు సీఎం వైఎస్ జగన్ హయాంలో విశాఖలో జరిగిన అభివృద్ధిని మించి చంద్రబాబు చేసినట్లునిరూపిస్తే తాను రాజీనామాకి సిద్ధమని చంద్రబాబుకి సవాల్ విసిరారు. విశాఖ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అమర్నాద్ మీడియాతో మాట్లాడుతూ.. విశాఖపై చంద్రబాబు ఎందుకు విషం కక్కుతున్నారో అర్థంకావటం లేదన్నారు. విశాఖ నగరానికి మేలు చేయాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ పరిపాలనా రాజధాని ప్రకటించినప్పటి నుంచి విశాఖ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీయాలని చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. విశాఖలో అన్నిప్రాంతాల ప్రజలు సంతోషంగా నివసిస్తుంటే ఈ నగరంపై చంద్రబాబు బురదజల్లుతున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకి వ్యతిరేకంగా టీడీపీ వ్యవహరిస్తోందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న 22 ఏళ్లలో విశాఖకి ఏం చేశారని ప్రశ్నించారు. మీ హయాంలో విశాఖకి చేసిన మేలు ఏమైనా ఉందా అని అడిగారు. రాష్ట్ర విభజన సమయంలో శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన నివేదికను పక్కనపెట్టి మీరు అమరావతిలో రాజధాని ఎందుకు పెట్టారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం అనేది పెద్ద స్కామ్ అని.. మూడు పంటలు పండే భూములని రాజధాని పేరుతో తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసింది నిజం కాదా అని గుడివాడ ప్రశ్నించారు. టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్న లోకేష్ మంగళగిరిలో ఎందుకు ఓడిపోయారో చెప్పాలన్నారు. మైసూరు బొండాంలో మైసూరు లేనట్లు అమరావతి రాజధానిలో రాజధానిలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై ఇప్పటివరకు చంద్రబాబు ఎందుకు ఆధారాలు చూపలేకపోయారని ప్రశ్నించారు.

వారిది టీడీపీ కాదు.. టీజేపీ.. టీజేపీ అంటే ట్విటర్ జూమ్ పార్టీ అంటూ ఎద్దేవా చేశారు. ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు పది మర్డర్లు...లోకేష్ 20 మానభంగాలు చేశారని తాను కూడా ఆరోపించగలనన్నారు. విశాఖని అమ్మకానికి ఎపుడు పెడదామా అన్న చరిత్ర చంద్రబాబుదని ఉదహరించారు. విశాఖలో 20 లక్షల కోట్ల పెట్టుబడులు... 43 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని తప్పుడు ప్రచారాలు చేస్తున్న చంద్రబాబుపై ఫిర్యాదు చేయాలనుకున్నా.. ఆయన మానసిక స్థితి చూసి వదిలేశామన్నారు. విశాఖపై చంద్రబాబు ఎందుకు పగబట్టారో అర్థం కావటం లేదన్నారు.

అమ్మోనియం నైట్రేట్ నిల్వలపై చంద్రబాబు చెప్పిన మాటలు తర్వాత మాకు అనుమానాలు కలుగుతున్నాయని.. చంద్రబాబు అమ్మోనియం నైట్రేట్ పేలుళ్లకి పాల్పడే కుట్రలు చేస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com